# ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12, ప్రభాత**వార్త: జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల ఽ పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, ఆర్డిఓ వాసుచంద్ర లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజల సమస్యలపై అర్జీల ఽ స్వీకరించారు. ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు సమాచారం ఇవ్వకుండా ప్రజావాణి గైర్హాజర్ కాకూడదని కలెక్టర్ అధికారుల సూచించారు. ప్రజావాణిలో (68) అర్జీలు రాగా ఎక్కువ శాతం భూ సమస్యలు, పెన్షన్లు, హౌసింగ్, వ్యవసాయ రంగానికి సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# నర్సులు ఆరోగ్య ప్రదాయినులు

**మేడ్చల్, మే 12. ప్రభాతవార్త :** రోగుల ఆరోగ్య ప్రదాయినులు నర్సులని జనవిజ్ఞాణ వేదిక మేడ్చల్ నాయకుడు వరప్రసాదరావు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని గౌడవెల్లి గ్రామ శివారులో గల సాకేత్ ప్రణామంలో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య బారిన పడిన వ్యాదిగ్రస్తులకు డాక్టర్లు రాసి ఇచ్చే మందుల చీటీలో లేని ప్రేమ, దయ, కరుణ లేకపోయినా వాటిని నిస్వార్థ సేవా భావంతో అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తారని అన్నారు. వారు చేస్తున్న సేవలు వెలకట్టలేవని కొనియాడారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు దీటుగా బదులిస్తున్న మన దేశ సైన్యానికి సేవలు అందించేందుకు అవసరమయితే తమ వంతు పాత్ర పోషించడానికి తెలంగాణ నర్సింగ్ అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానిక సీనియర్ సిటిజన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శి వల్లబేంద్రరెడ్డి, మహిళ సంఘం అధ్యక్షురాలు కుమారి, రామకృష్ణరాజు, రామ్మోహన్‌రావు, శ్రీరామ్మూర్తి నాయుడు, నిర్మలలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

..మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజవాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ, పాల్గొన్న అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 12, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్‌లో పెట్టకుండా వాటిని పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ ఫిర్యాదులను, ధరఖాస్తులను, వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 60ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూవివిధశాఖలకుసంబంధించి వచ్చిన ప్రజావాణి ధరఖాస్తులను, ఫిర్యాదులను, వినతులను పరిశీలించి వెంటనే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధరఖాస్తులను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దని, వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికపుడు వాటిని పరిశీలించి పరిష్కరించాలని, ప్రజలకు వాటిపై సమాదానం ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ జయప్రసాద్‌కు అభినందనల వెల్లువ



ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ జయప్రసాద్

**తాండూరు, మే12, ప్రభాతవార్త :** తాండూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జయప్రసాద్ ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల పలువురు ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ మణికొండలోని జేఆర్సీ కన్వెన్షన్ హాల్లో తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న వైద్యులకు విస్సా హెల్త్ అవార్డులను అందజేశారు. తాండూరు నుండి పేదలకు గుండెపోటు, క్యాన్సర్ తదితర అంశాలలో అవగాహన కల్పించడంతో పాటు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు తాండూరు ఐఎంఏ అధ్యక్షులు, వైద్యులు డాక్టర్ జయప్రసాద్‌ను విస్సా హెల్త్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఇటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా వైద్యులు డాక్టర్ జయప్రసాద్ అవార్డును అందుకున్నారు. డాక్టర్ జయప్రసాద్ ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజులలో మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

## జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 12, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలని, ప్రైవేట్ ఆసుపత్రులపై నియంత్రణ పెట్టాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఎం నాయకుల బృందం జిల్లా అదనపు కలెక్టర్ హరిప్రియకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్వాల్‌లోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంపూర్తి చేసి ప్రజలకు వైద్యసేవలు అందించాలన్నారు. మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణంను వెంటనే పూర్తి చేయాలన్నారు. జమ్మిగడ్డ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో షెడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. మేడ్చల్, శామీర్‌పేట, ఘట్‌కేసర్ హాస్పిటల్స్‌ను వంద పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయాలని, సిబ్బంది కేటాయింపులు చేపట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు నిధులు విడుదల చేయాలని, ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణకు చట్టం చేయాలని, ప్రమాణాలు పాటించని హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజావాణికి 46 ఫిర్యాదులు



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్,మే12 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు సేవా దృక్పథంతో పని చేయాలి: మంత్రి రాజనర్సింహ

**-వైద్యఆరోగ్యశాఖమంత్రిదామోదర రాజనరసింహ**

**వికారాబాద్,మే 12, ప్రభాతవార్త:** వైద్యాధికారులు బాధ్యతాయుతంగా, సేవా దృక్పథంతో పని చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్‌పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో 30 కోట్ల నిధులతో నిర్మించిన 300 పడకల సౌకర్యంతో కూడిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసిమంత్రిదామోదర రాజనర్సింహ ప్రారంభి ంచారు. అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుల, వైద్య కళాశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, బ్లడ్ బ్యాంక్, వైద్యుల విధుల నిర్వహణ తదితర అంశాలపై వైద్య అధికారులతోమంత్రిసమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల ను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, జనాభా ప్రాతిపదికన, ప్రజలకు దూరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య కేంద్రాల ఽ ఏర్పాటు చేయ నున్నామన్నారు.

అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల ఽ పునఃపరిశీలించి రోడ్డు భద్రత సమావేశాల ఽ నిర్వహించి బ్లాక్ స్పాట్ ల ఽ గుర్తించాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. ప్రమాదాలు సంభవించిన క్రమంలో సత్వర వైద్య సేవలు అందించేందుకు ట్రామా కేంద్రాల ఽ ఏర్పాటు చేసేందుకు ఒక్కో దానికి రూ.5.5 కోట్ల నిధుల ఽ కేటాయించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్ లు జావాబు దారితనంతో ఉండాలని మంత్రి తెలిపారు.

ఆసుపత్రుల్లో సంబంధిత అధికారులు అందు బాటులో లేకుంటే ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవనిమంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వేతర ఆసుపత్రుల ఽ ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని జిల్లా వైద్యఆరోగ్య అధికారికి మంత్రి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులు వైద్య పరమైన నిబంధనలకు అ నుగుణంగా నడపాలని మంత్రి తెలిపారు. నూతనంగా మంజూరైన వైద్య కళాశాల నిర్మాణ ప నుల ఽ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు.

అధ్యాపకులు, విద్యార్థులుఇబ్బందిపడకుండా ప్రాధాన్యత క్రమంలో వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టాలని ఆయన అధి కారులకు సూచించారు. ప్రస్తుతం నిర్వ హిస్తున్న వైద్యకళాశాల, వసతిగృహాలకు సంబంధించి అత్యవసర మరమ్మత్తులప నుల ఽ వెంటన చేపట్టాలని మంత్రి అధికారుల ఽ ఆదేశించారు. డీఎంఇ డాక్టర్‌నరెంద్రకుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ అజయ్‌కుమార్, అదనపు కలెక్టర్లులింగ్యానాయక్, సుధీర్, ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

**పరిగిలోరూ.27 కోట్లతో**

**ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన**

**పరిగి మే 12 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, నిధులను మంజూరు చేసిప్రజా ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం తీర్చుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ,కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.. .సోమవారం, వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో రూ.27 కోట్ల టీవీవీపీ నిధులతో 30 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచుతూ, ప్రాంతీయ ఆసుపత్రిగా నిర్మించుటకు , పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సభాధ్యక్షతన ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్‌పట్నం మహేందర్ రెడ్డి , చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిరాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వసుజాత, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, నాయకులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, ఆరోగ్యశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... ప్రస్తుత జీవన శైలిలో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, డయాలసిస్ కేసులు పెరుగుతున్నాయని, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో 5 నుండి 10 బెడ్లవరకు డయాలసిస్ సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రికి చేరే సమయం (గోల్డెన్ అవర్) 18నిమిషాల నుంచి 14నిమిషాల వరకు చేయగలిగామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిరోజుల కిందట 213 అంబులెన్సులను నూతనంగా ప్రారంభించి ప్రారంభించి, 108 సేవలను పెంచామన్నారు...

నూతనంగా8 మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్ కళాశాలలుఏర్పాటుచేశామని, ప్రతి నియోజక వర్గానికి ఒక ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మిం చాలనే ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని అన్నారు.. పరిగినియోజకవర్గంలో నియోజక వర్గంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, నాలుగు మండలాలకు పిహెచ్సి సెంటర్లు మంజూరు చేయాలని కోరడంతో త్వరలో దానిపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోనూ ఎం ఆర్.ఐ.స్కాన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.. ఎస్సీ వర్గీకరణ, కులగణన, రెండు నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుని చరిత్ర సృష్టించిందని, అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి పేర్కొన్నారు.



300 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

# ఎంపిఈటెల రాజేందర్ ఇంటి వద్ద ఉద్రిక్తత : ముట్టడికి యువజన్ కాంగ్రెస్ నేతలు పిలుపు

## ఎంపి నివాసానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన బిజెపి శ్రేణులు బారీ ఎత్తున పోలీసు బందోబస్తు



ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి వద్ద బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

**మేడ్చల్, మే 12. ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి ముట్టడికి యువజన కాంగ్రెస్ నేతలు పిలుపు ఇవ్వడంతో సోమవారం ఎంపీ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితిలు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ అందుకు నిరసనగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని పూడూర్ గ్రామ శివారులో గల ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి ముట్టడికి యువజన కాంగ్రెస్ నేతలు పిలుపు నిచ్చారు. దీంతో సోమవారం ఉదయం నుండే బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంపీ నివాసానికి చేరుకున్నారు. ఎలాంటి ఉద్రిక్త పరిస్థుతులు తలెత్తకుండా ఉదయం నుంచే పోలీసులు బారీ బందోబస్తు నిర్వహించారు. ఎంపీ నివాసం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ఉండటంతో ఆ రోడ్డును పూర్తిగా బారీ గేట్లతో మూసి వేసి ఆయన ఇంటికి వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించారు. అక్కడ బారీ ఎత్తున పోలీసులు ఉన్నా ఎప్పుడు ఏమి జరుగుతుందోననే గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఎంపీ నివాసంలో బిజెపి నాయకులు ఎక్కువ మొత్తంలో వారిని ఇంటి నుండిబయటకురాకుండా పోలీసులు గేటును మూసివేసి లోపలనే ఉండే విదంగా చేశారు. కాని నాయకులుఉదయం మద్యాహ్నం 12 గంటల సమయంలో ఒక్కసారిగా అందరూ గేటు బయటకు వచ్చి సీఎం రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలతో చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నారు. పోలీసులకు ఏమి చేయాలలో అర్థం కాని సింగ్దిద్దం నెలకొన్నది. నినాదాలు చేసుకుంటూ నాయకులు సర్వీస్ రోడ్డులో ముందుకు కొద్ది దూరం దూసుకుపోగా వారిని పోలీసులు వారించి వెనుకకు పంపించారు. ఎంపీ ఇంటి ముందు వందలాది మంది బిజెపి నాయకులు ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. మద్యాహ్నం తర్వాత ఎంపీ ఈటల రాజేందర్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన అనంతరం అక్కడి నుండి నేతలు వెళ్లిపోయారు. కాష్ట్ర ప్రభుత్వానికి సిస్టం లేదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఓ సిస్టమంటూ లేదని, అధికారులను తమ వంతు పనులు చేయలేని దుస్థితి పరిస్థితులు ఉన్నాయని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం పూడూర్ శివారులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని, ప్రజా సమస్యల పట్ల మంత్రులకు సైతం వివరించినా లాభం లేకుండా పోయిందని తెలిపారు. హిందూ స్మశాన వాటికలో షెడ్లు నిర్మించి అక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేసినా ఎవరికి పట్టడం లేదని, ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, పేద ప్రజల విషయంలో ఇబ్బందులు తలెత్తుతో వారికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వానికి సిస్టం లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం ఎంతవరకైనా వెళుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు విక్రంరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, కార్పోరేటర్లు పవన్, లచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు జగన్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, మురళీధర్ గుప్త, శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్ గౌడ్, వంశీరెడ్డి, పుష్పారెడ్డి, అర్జున్, వంశీ, లక్ష్మణ్, బాబు రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలి

**మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**

**తాండూరు, మే12, ప్రభాతవార్త :** తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సమస్యలను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సిహ దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారంవికారాబాద్ జిల్లా కేంద్రంలో మంత్రిరాజనర్సింహపర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జిల్లా ఆసుపత్రి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాఆసుపత్రికి రోజు ఇతం ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో రోగులు వస్తుండటంతో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రెండునూతన అంబెలెన్స్‌లను మంజూరు చేయాలని కోరారు. అదేవిదంగా ఆసుపత్రిలోఐసియుతోపాటు అదనంగా నాలుగు డయాలసిస్ బెడ్స్, అధునాతన పరికరాలుఏర్పాటుచేసే విధంగా కృషిచేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అఫ్‌గ్రేడ్ అయ్యిందని, అక్కడ ఉన్న పిహెచ్‌సిని మండలంలోని నవల్గా గ్రామంలో గాని ఇతర గ్రామంలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరారు. అందేవిదంగా పెద్దెముల్ మండలంఒని ప్రభుత్వ ఆసుపత్రిలో 24గంటలు వైద్య సేవలు అందించే విధంగా చూడాలనిఎమ్మెల్యేమంత్రి దృష్టికితీసుకువెళ్లారు. ఈ సందర్భంగామంత్రిస్పందిస్తూ జిల్లా ఆసుపత్రిలో ఐసియు, అదనపుడయాలసిస్‌బెడ్స్ తక్షణమే అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలనిసంబందిత హెల్త్‌సెక్రెటరీ అజయ్‌కుమార్‌నుఆదేశిస్తూ.. త్వరలోనే అన్ని సమస్యలను పరిగణలోకి తీసుకొని పరిష్కరిస్తామని మంత్రి హామి ఇవ్వడంపై ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



ఆసుపత్రి సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

# ఆర్థిక సమస్యలతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, మే 12, ప్రభాతవార్త:** భార్యతో ఆర్థిక సమస్యలపై గొడవ పడి ఓవ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చి ంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో గుటుకు శ్రీశైలం (45) అద్దె ఇంట్లో ఉంటూ కీసర మండలం బోగారంలోని లిక్కర్ గోదాములో కూలీగా పనిచేస్తున్నాడు. శ్రీశైలంకు తన భార్యతో ఆర్థిక పరమైన సమస్యలపై తరచుగా గొడవలు జరుగుతుండటంతో గత మూడు నెలలుగా బాలాజీనగర్‌లో ఓఅద్దె ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడు. ఈక్రమంలో సోమవారం ఉదయం శ్రీశైలం ఉంటున్న ఇంటి నుంచి దుర్వాసన రావడంతో ఇంటి యాజమానురాలు కె.కాశమ్మ సత్యసాయినగర్‌లో ఉంటున ్న శ్రీశైలం కూతురు నాయిని సోహానాకు పోన్ చేసి చెప్పగా ఆమె తన తండ్రికి పోన్ చేయగా స్పందించకపోవడంతో ఆమె బాలాజీనగర్‌కు చేరుకొని కార్పెంటర్ సహాయంతో తలుపు తెరచి చూడగా బెడ్ రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్ హుక్‌కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. శ్రీశైలం మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని ఉంటాడని శవం కుళ్లి పోయి దుర్వాసన వస్తుందని పోలీసులు పేర్కొన్నారు. తన తల్లిదండ్రుల మధ్య ఆర్థిక సమస్యలతో గొడవలు జరిగి ఒ ంటరిగా ఉంటూ జీవితంపై విరక్తి చెంది శ్రీశైలం ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని కూతురు సోహానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు

## -జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**యాలాల మే 12, ప్రభాతవార్త :** వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఇద్దరు నిందుతులకు న్యాయస్థానం జీవిత ఖైదు విధించిది. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సోమవారంమీడియాకు వెల్లడించారు. కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎరన్‌పల్లి గ్రామానికి చెందిన దోమ బుగ్గప్ప అదే గ్రామానికి చెందిన రవీందర్‌గౌడును చంపుతానని బెధిరించాడు. ఈకేసు విషయంలో బుగ్గప్పను పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావాలని అప్పటి ఎస్ఐ ఆదేశానుసారం ఏప్రిల్ 2,2015 సంవత్సరంలో కోడంగల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్ను హరిలాల్ అనే కానిస్టేబుల్ ఎరన్‌పల్లి గ్రామానికి వచ్చాడు. స్తానికగ్రామ పంచాయతీ వద్ద ఉన్నరాములు గౌడు, రాములు గౌడు తమ్ముడు లక్ష్మయ్యగౌడు, పకీరప్ప ఉప సర్పంచు నర్సయ్యతో పాటు మరి కొంత మంది ఉండగా సదరు కానిస్టేబుల్ బుగ్గప్ప ఎక్కడ ఉన్నాడని అడిగాడు, బుగ్గప్ప యాలాల మండలం తిమ్మాయిపల్లి గ్రామ పరిధిలోని దర్గా వద్ద ఉన్నట్లు వారు సమాచారం ఇచ్చారుపదీంతో కానిస్టేబుల్ తన ద్విచక్రవాహనంపై అక్కడికి వెళ్లిన కానిస్టేబుల్ తనపై కేసు ఉందని స్టేషన్‌కురావాలని తన బౌక్‌పై బుగ్గప్పను కూర్చోబెట్టుకొని కోడంగల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకు వస్తుండగా జుంటుపల్లి గేటు వద్దకు రాగానే రాములు గౌడు బైకుపై కూర్చున్న బుగ్గప్పను కిందికి లాగి పడేశాడు.

అతనితో పాటువచ్చిన లక్ష్మయ్యగౌడు, పకీరప్ప మరికొంత మంది బుగ్గప్పపై దాడి చేశారు. అంతేకాకుండా రాములుగౌడు తన వెంట తెచ్చుకున్న వేట కొడవలితో బుగ్గప్పపై విచక్షణారహితంగా దాడిచేశాడు. అంతలోనే రాములు గౌడుతమ్ముడు వేట కొడవలి తీసుకొని బుగ్గప్ప మెడ, ఇతర శరీర బాగాలపై నరికాడు. మిగితావాల్లు కూడా చేతులతో దాడి చేయడంతో బుగ్గప్ప అక్కడికక్కడేమృతిచెందగాఅందరూ పారిపోయారు. కానిస్టేబుల్ కల్లముందే జరిగిన ఈ హత్య విషయమై అప్పట్లో కానిస్టేబుల్ యాలాల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను కోర్టులో హాజరు పరచగాసోమవారం వాదోపవాదనలు విన్న జిల్లా మరియు సెషన్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి ఈడిగి రాములుగౌడు, ఈడ్డి లక్ష్మయ్యగౌడులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికీ రూ.1000 వెయ్యి జరిమానా విధిస్తూతీర్పు చెపారని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడెలా కృషి పిపితో పాటు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అదుపులోకి తీసుకువచేందుకు ఎరన్నపల్లి గ్రామానికి వెల్లాడు.



2వ వార్డు అర్జున్ నగర్ ఆదిజాంబవ సేవా మండల్ నూతన కార్యవర్గం

## దళితులు అంబేద్కర్ ఆలోచన విధానంలో పనిచేయాలి

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:** దళితులు అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ ఆలోచన విధానంలో పనిచేయాలని అది జాంబవ సేవా మండల్ నాయకుడు దళితరత్న అవార్డుగ్రహీత దర్గా రవికుమార్ అన్నారు. సోమవారం 2వ వార్డు రసూల్‌పురా అర్జున్‌నగర్‌లోని ఆది జాంబవ సేవా మండల్ సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అది జాంబవ సేవా మండల్ ప్రతినిధులు జె.యాదగిరి, డిసిఎం ముత్యాలు, ధర్మేందర్, పెద్దనాగరాజు, ఇటుక గోపి, జె.రాజు, పోతరాజు, శ్రీని వాస్, కె.విజయ్, మహేశ్, శ్రీశైలం, చిట్టి, శ్రీహరి, నాగేశ్వర్, మేకల స్వామి, స్యామెల్, జగ్గారావ్, సూరి, కిష్టయ్య, జాను, ఎల్.కుమార్ పాల్గొన్నారు.

## శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి



జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:** మారేడ్‌పల్లి హిందూ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని కోరుతూ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఆదేశాల మేరకు సోమవారం మోండా డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్‌యాదవ్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మారేడ్‌పల్లి శ్మశానవాటికలో రోడ్లు, టాయిలెట్స్, మంచినీరు, బెంచీలు, రెస్టురూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:**



బాసర సరస్వతీ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అన్నారు. సోమవారం బాసరలోని శ్రీసరస్వతీ ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

## రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ముప్పిడి గోపాల్



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముప్పిడి గోపాల్

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని బోయిన్‌పల్లి మార్కెట్ తొలి చైర్మన్, కాంగ్రెస్ నేత ముప్పిడి గోపాల్ ప్రశంసించారు. సోమవారం అసెంబ్లీ స్వీకర్ గడ్డం ప్రసాద్‌రావ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాబూర్ మండల అధ్యక్షుడు చిన్నంగి వెంకటేశ్‌ముదిరాజ్, నాయకులు మల్లేశ్‌ముదిరాజ్, దర్గా రవికుమార్, హన్మంత్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**కార్పొరేటర్ కొంతం దీపిక**



బాల బాలికలకు మెమోంటోలను అందజేస్తున్న కొంతం దీపిక

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లోనూ రాణించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, ఉత్తర మండలం అడిషనల్ డిసిపి అశోక్ అన్నారు. అస్రిత రేంబో సంస్థ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నాలాబజార్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అస్రిత డైరెక్టర్ నాగరాజు, కో-ఆర్డినేటర్ పర్వతాలు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శైలజా, ప్రమోద, చైల్డ్ ప్రొటెక్షన్ శ్రీనివాస్, బిజెపి నేత చీర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సామూహిక సీమంతాలు

**సంజీవరెడ్డి నగర్, మే 12 ప్రభాతవార్త:** వచ్చే సంవత్సరం నియోజకవర్గ స్థాయిలో సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం అమీర్‌పేట్ డివిజన్‌లోని డి.కె.రోడ్డు లోగల అదితి హోటల్‌లో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. 120 మంది గర్భిణీలకు చీరలు, గాజులు, పసుపు, కుంకుమ, పూలు, మిఠాయిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించడం పట్ల నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, రోజారెడ్డిలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరీ, నాగలక్ష్మి, పుష్పలత, స్వాతి, కావేరి, లలిత తదితరులు పాల్గొన్నారు.



సామూహిక సీమంతంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

# నాలా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**సంజీవరెడ్డినగర్, మే 12 ప్రభాతవార్త:** నాలా పనులకు ఉన్న అడ్డంకులను వెంటను తొలగించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమీర్‌పేట్‌లోని గాయిత్రి నగర్‌లో నాలా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసస్‌యాదవ్ హోదాలో రూ.1.50 కోట్లు మంజూరు చేయించారు. కాగా నిర్మాణాల పనులకు పలుఅవాంతరాలు ఏర్పడడంతో ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను పరిష్కరించారు. దీంతో పనులు ముగింపు దశకు చేరాయి. నిర్మాణ ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మంలు అడ్డంగా ఉండడంతో ఆ ప్రాంతంలో పనులు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు పూర్తైన తరువాత ఆక్రమణలు జరుగకుండా చూడాలని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓపెన్ నాలాలో పూర్తిస్థాయిలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ నామ శేషుకుమారి, డిసి రజనీకాంత్, ఈఈ వెంకటేశ్వర్లు, వాటర్స్ వర్క్స్ జిఎం హరిశంకర్, ఏఈ మౌనిక, టౌన్ ప్లానింగ్ ఏసిపి సయ్యదుద్దీన్, హార్టికల్చర్ అధికారి జోత్స్న, సీనియర్ నాయకులు అశోక్‌యాదవ్, దాడి ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్, గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ, బాబాగౌడ్, బల రామ్, జితేందర్ శుక్లా, హరిసింగ్ కాలనీ వాసులు వినోద్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



గాయిత్రి నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని



చెస్ ఆడుతున్న పట్లోళ్ల ఇంద్రారెడ్డి

## చెస్‌లో సత్తా చాటిన సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ళ ఇంద్రారెడ్డి సత్తాచాటాడు. గతవారం యూరప్ బాస్నియాలో జరిగిన ఇంటర్నేషనల్ రాపిడ్ చెస్ టోర్నమెంట్లో సిల్వర్ మెడల్ సాధించి 400 ఫిడే పాయింట్లను పెంచుకొని 1804 పాయింట్స్ తో ఫిడే రేటింగ్స్‌లో తన ప్రతిభను కనబరిచాడు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో ఫిడే రేటింగ్స్‌లో టాప్ స్థానాల్లో ఉన్న చెస్ క్రీడాకారులతో ఒకేసారి పదిమందితో చెస్ టోర్నమెంట్‌ను ఆడాడు. అంతేకాకుండా గ్రాండ్ మాస్టర్ మరియన్ పెట్రోవ్ తో కలిసి చెస్ ను ఆడుతూ గ్రాండ్ మాస్టర్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. కేవలం 5 నెలల్లో అత్యధిక పాయింట్లను తన రేటింగ్స్ ను పెంచుకొని సిల్వర్ మెడల్ సాధించడం సంతోషంగా ఉందని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్యసురేష్ తెలిపారు. చెస్‌లో గ్రాండ్ మాస్టర్ అవ్వడమే లక్ష్యమని, ఏకాగ్ర చెస్ అకాడమీ, నా తల్లిదండ్రులు పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి,విశాలి స్రవంతి, నానామ్మ సబితా ఇంద్రారెడ్డిల ప్రోత్సాహం మరువలేనిదని ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

## యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి

**తార్నాక, మే 12 ప్రభాతవార్త :** ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలి విద్యా శాఖ కార్యదర్శి, కౌన్సిల్ చైర్మన్‌లకి సోమవారం టీజీడీఏ ఆధ్వర్యంలో ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులన్నింటి ఒకేసారి భర్తీ చేయాలని తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ (టీజీడీఏ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 400 పోస్టులనే భర్తీ చేస్తామంటూ లీక్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.13 ఏళ్ల గా యూనివర్సిటీలో ప్రొఫెసర్స్ రిక్రూట్మెంట్ జరిగక పోవడం తో డిపార్ట్మెంట్స్ మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యేగితా రాణ, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి లకు టీజీడీఏ ప్రతినిధుల టీమ్ వినతి పత్రం సమర్పించింది. టీజీడీఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రమణరావు, అధ్యక్షులు డాక్టర్ పెద్దిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ బొల్లం తిరుపతి, ప్రతినిధులు డాక్టర్ రామ్ నర్సింహగౌడ్, డాక్టర్ పనకంటి భాస్కర్ రావు, డాక్టర్ మహేందర్, డా. రామనాయుడు, డా..విజయ్ కుమార్,డా. రాజు.డా. కరుణాకర్ రెడ్డి, డా. రాజేష్,డా. నర్సింహరాజ్ తదితరులు యోగితా రాణా, బాలకిష్టా రెడ్డిలకు పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలో 3వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 400 పోస్టులను భర్తీ చేస్తామంటూ వార్తలు రావడంపై అసహనం వ్యక్తం చేశారు ఇప్పటి కే 1000 పోస్టుల భర్తీకి జీవో నెంబర్ 21ని జారీ చేయడం అన్యాయమని టీజీడీఏ సభ్యులు వాపోయారు. ఇది అన్యాయం అన్న సభ్యులు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 3000 పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని సూచించారు. యూనివర్సిటీల్లో వెయ్యి పోస్టులనే భర్తీ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని చెప్పారు. ఒక్కో యూనివర్సిటీకి వంద పోస్టులు కూడా రావని అన్నారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ బాలకిష్టా రెడ్డి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



ఉన్నత విద్యామండలిచైర్మన్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న టీజీడీఏ నేతలు



గరికపాటి వెంకట్‌ను అన్నమయ్యతత్వ ప్రవచన సుధాకర బిరుదుతో సత్కరిస్తున్న వరప్రసాద్‌రెడ్డి, కిషోర్‌కుమార్, శివారెడ్డి, చంద్రశేఖర్

## కనులపండువగా అన్నమాచార్యుల జయంత్యుత్సవాలు

**రవీంద్రభారతి, మే 12 ప్రభాతవార్త :** శ్రీమాన్ అన్నమాచార్యులు పల్లవులు, చరణాల రచనలతో తెలుగు పాటలకు ప్రాణం పోశారని భారతీయ స్టేట్ బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ పి.కిషోర్‌కుమార్ అన్నారు. అన్నమాచార్యుల వారు రచించిన 32వేలపైగా రచించిన సంకీర్తనల్లో ప్రస్తుతం మనకందుబాటులోనున్న 13వేల పైచిలుకులో భక్తి, శృంగార సంకీర్తనలున్నాయని వివరించారు. గరికపాటి వెంకట్ వృత్తికి ప్రవృత్తిని సమన్వయం చేసుకుంటూ సాహితీ ప్రపంచంలో 4దశాబ్దాలుగా వ్యాఖ్యానం, రచనలు కొనసాగిస్తూ ఇప్పటికి 24 పుస్తకాలు రచించగా 22 అన్నమయ్యకు సంబంధించినవని తెలిపారు. అన్నమాచార్య కీర్తనలని తనజీవితంలో భాగంగా చేసుకొని పుస్తకాలు రచిస్తూ ఆనాటి తెలుగుకు వివరణాత్మకంగా అందులోని భక్తిజ్ఞాన వైరాగ్యాలను సామాన్యులకు సైతం అర్థమయ్యేరీతిలో శ్రావ్యంగా అందిస్తున్న వెంకట్ గరికపాటిని అభినందిస్తూ నేడు ఆయనకిచ్చిన బిరుదు ఎంతో సబబుగా ఉందని శాంతాబయోటెక్నిక్స్ అధినేత డా. కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల 617వ జయంత్యుత్సవములు శ్రీరామ సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సహకారంతో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ గొర్తి నేతృత్వంలో కన్నులపండువగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఉత్సవంలో ముఖ్యఅతిథులుగా హాజరైన కె.ఐ.వరప్రసాదరెడ్డి, పి.కిషోర్ కుమార్, విశిష్ట అతిథులుగా రంగరాజన్, ఎం.వి.ఆర్.శాస్త్రి, గొర్తి చంద్రశేఖర్, కె.రామాచారి తదితరులతో కలిసి ఎస్‌బిఐ సహనిర్వహణాధికారి, ప్రముఖ సాహితీవేత్త, తాళ్ళపాక పదసాహిత్య విశ్లేషకులు, వ్యాఖ్యాన విశారద వెంకట్ గరికపాటి అన్నమయ్య విరచిత శ్రీరామ సంకీర్తనలకు వ్యాఖ్యానంతో రూపొందించిన శ్రీరామాభిరామం; రాజీవనేత్రాయ... రాఘవాయ... గ్రంథాలను ఆవిష్కరించి గరికపాటి వెంకట్‌ను ఘనంగా సత్కరించి అన్నమయ్యతత్వ ప్రవచన సుధాకర బిరుదు ప్రదానంచేసి శుభాకాంక్షలు తెలిపారు. సభకుముందు వెంకట్ గరికపాటి సమర్పణలో కె.రామాచారి పర్యవేక్షణలో వ్యాఖ్యాన సహితంగా 108మంది గాయనీ గాయకుల గాత్రగోష్టి అన్నమయ్య సంకీర్తన వైజయంతి(అష్టోత్తర శతగళార్చన)తో శ్రీవేంకటేశ్వరస్వామిని స్మరిస్తూ గోవింద గోవింద అన్నమాచార్య కీర్తనలతో మార్మోగి విచ్చేసిన అశేష ప్రేక్షకులను భక్తిపారవశ్యంలో ముంచెత్తి ఆధ్యాత్మిక మార్గంలో పయనింపజేశాయి.

## మల్లాపూర్‌లో భారీగా గంజాయి పట్టివేత.. ముగ్గురి అరెస్ట్

**ఉప్పల్, మే 12 ప్రభాతవార్త :** మండలపరిధిలోని మల్లాపూర్‌లో ఓ గోదాంలో నిల్వ ఉంచిన రూ.53లక్షల విలువైన గంజాయిని డిటిఎఫ్ అధికారులు, ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఎక్సైజ్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరత్, మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరిటెండెంట్ నవీన్‌కుమార్, ఎఈఎస్ ముకుందరెడ్డి, తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఉప్పల్ మండలం పరిధిలోని మల్లాపూర్ హెచ్‌సిఎల్ ప్రాంతంలోని ఓ గోదాంలో భారీగా గంజాయి నిల్వ ఉంచినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు గోదాంపై దాడి చేసి అందులో 2 కిలోల చొప్పున ఉన్న 56 ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఘట్‌కేసర్‌కు చెందిన కట్ట వివేక్‌రెడ్డి, మేడిపల్లికి చెందిన దగ్గుమల్లి మధుకిరణ్‌లను పట్టుకున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అక్రమ రవాణాపై నిరంతరం దాడులు కొనసాగుతాయని వారు తెలిపారు. దాడులలో ఉప్పల్ ఎక్సైజ్ సిఐ బి.ఓంకార్, సిఐ భరత్‌భూషన్, ఎస్ఐ నరేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



గంజాయి స్వాధీనం చేసుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### మహంకాళి ఎసిపి సైదయ్య

**బేగంపేట మే 12, ప్రభాతవార్త :** అగ్నిప్రమాదాలపట్ల దుకాణాలు, షాపింగ్ మాల్స్ నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహంకాళీ ఏసీపీ సైదయ్య అన్నారు. సోమవారం పీజీ రోడ్డులోని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం భవనంలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ, మార్కెట్, రాం గోపాల్‌పేట పోలీసుస్టేషన్‌పరిధిలోని వాణిజ్య కేంద్ర భవనాలు యజమానులు, నిర్వాహకులకు ప్రమాదాలు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో దుకాణాలు నిర్వహిస్తున్న వారు రాత్రి సమయాలలో ఏసీలు, విద్యుత్ సరఫరా నిలిపివేయాలని, ఈ విషయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి దుకాణంలో ,కార్యాలయంలో తప్పనిసరిగా అగ్నిప్రమాద నివారణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ఫైర్ ఎక్స్టింగ్విషర్ ఇతర పరికరాలు వినియోగించుకోవడానికి సిద్దంగా ఉండే విధంగా చూసుకోవాలని, వాటి గడువు తేదీ చెక్ చేసుకోవాలన్నారు. జరిగిన సమయంలో ఎలా బయట పడాలన్నది సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. సిలెండర్ల నుంచి మంటలు వచ్చిన సమయంలో వాటిని చాక చక్యంగా ఎలా ఆర్పివేయాలి. అగ్ని ప్రమాదం సంభవించిన భవనం నుంచి అత్యవసర పరిస్థితులలో ఉన్న వారిని ఎలా రక్షించాలి అన్న విషయాలను అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ, మోండా ఇన్స్‌పెక్టర్లు కె. పరుశురాం, రాంచందర్, రాంగోపాల్‌పేట డిఐ విక్రమ్ సింగ్, ఫైర్ ఆఫీసర్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న మహంకాళీ ఎసిపి సైదయ్య.

## గాంధీనగర్ డివిజన్‌లో మ్యాన్‌హోళ్ల మరమ్మతులు పూర్తి

**చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్సార్టీ 198 సమీపంలో మ్యాన్‌హోళ్లకు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సూచనల మేరకు సోమవారం అధికారులు చర్యలు చేపట్టడం ప్రారంభించారు. కార్పొరేటర్ సూచనల మేరకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ కుమార్, వాటర్ వర్క్ మేనేజర్ కృష్ణ మోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌లతో కలిసి యుద్ధప్రాతిపదికన నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ నాయకులు ఎం.ఉమేష్,ప్రశాంత్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా నగర సంకీర్తన



శోభారాజు ఆధ్వర్యంలో మహా నగర సంకీర్తన నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త:** అన్నమయ్య జయంతి సందర్భంగా సోమవారం పద్మశ్రీ డా. శోభారాజు ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం నుండి ట్యాంక్‌బండ్ మీద ఉన్న అన్నమయ్య విగ్రహం వరకు వేంకటేశ్వర స్వామి, అన్నమయ్య వారి అర్చా మూర్తులతో మహా నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాజు వారి శిష్యులు సంయుక్తంగా తొలుత "హరి యవతారమీతడు, బ్రహ్మమొక్కటే పర, వేడుకొందామా" అనే అన్నమయ్య సంకీర్తనలు భక్తి రంజకంగా ఆలపించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం స్వామివారికి అన్నమయ్య అష్టోత్తర శతనామావళి(పుష్పపూజ) అర్పించారు. అన్నమయ్య వేషధారణ మానస పటేల్, శ్రీ వేంకటేశ్వర స్వామి వేషధారణ సాందీప్ వేసారు. కాగా డా శోభారాజు రచించి, స్వరపరచిన "ఎక్కడున్నావ్ ఓ కల్కి దేవా! మనసారా నిను జూడ కదలి రావా!" అంటూ ఒక ప్రత్యేక సంకీర్తన పాడారు. గౌరవ అతిథులు మాట్లాడుతూ "శ్రీ వేంకటేశ్వర స్వామియే కల్కి, ఆయన ఖడ్గమే (శ్రీ నందకమే) అన్నమయ్య అని అన్నారు. శోభా రాజు చేస్తున్న అన్నమయ్య యజ్ఞం రానున్న సమాజానికి ఎంతో మేలు చేకూరుస్తుందని" తెలిపారు. శిష్యులు, భక్తులు విచ్చేసిన ఈ అద్భుతమైన జయంతి వేడుకకు చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి, అన్నమయ్యకు హారతి అందించి పసందైన భోజన ప్రసాద వితరణ జరిగింది.

## న్యాయశాస్త్రం అనేది బాధ్యత కలిగిన ఉన్నతమైన స్థానం

**డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేక్**



జూనియర్ సివిల్ జడ్జ్‌గా ఎంపికైన నరేశ్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డా. బి ఆర్ అంబేద్కర్ లా కాలేజీ విద్యార్థి పి.నరేశ్ జూనియర్ సివిల్ జడ్జ్‌గా ఎంపికైన సందర్భంగా సోమవారం ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. ఎల్ఎల్ఎంలో 47 ర్యాంక్ సాధించి జడ్జ్‌గా ఎంపికైన సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. జి. సరోజ వివేక్ సత్కరించి ప్రసంగించారు. న్యాయశాస్త్ర అనేది ఒక బాధ్యతకలిగిన, ఉన్నతమైన స్థానం అని అన్నారు. అలాంటి న్యాయభరితమైన విలువలను కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి రమణకుమార్, కళాశాల డైరెక్టర్ వై. విష్ణుప్రియా, ప్రిన్సిపాల్ సృజన, సిబ్బంది పాల్గొన్నారు.

## 'భక్తి సంగీతం'తో భావ కాలుష్య నివారణ

**చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త:** భక్తి సంగీతం ద్వారా భావ కాలుష్య నివారణ సాధ్యమవుతుందని ప్రముఖ సంగీత విద్వాంసుడు టీవీ, ఆలిండియా రేడియో కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణామూర్తి అన్నారు. ఇందులో భాగంగా కొన్ని సంవత్సరాల నుంచి తమ సంస్థ ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి సందర్భంగా శ్రీసాయశృతి మ్యాజిక్ అకాడమి అధ్వర్యంలో సామూహిక సంకీర్తనార్చన కార్యక్రమం అకాడమి శిష్యబృందంతో కలిసి నిర్వహించారు. వేడుకల్లో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి పాల్గొన్నారు.

# చారిత్రక ఘట్టం కులగణన

**తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**

**నాంపల్లి, మే 12 ప్రభాతవార్త :** జనాభా గణనలో కులగణన చేపట్టాలనే నిర్ణయం గొప్పది, చారిత్రాత్మక ఘట్టమని, కులగణన రాజకీయ ప్రయోజనాల కోసం కాదు రాజ్యాంగం చెప్పిన సామాజిక న్యాయం కోసం ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. అయితే కులగణన చట్టబద్ధంగా అమలయ్యేటట్లు జనగణన చట్టాన్ని తగిన సెక్షన్లతో సవరించడం తప్పనిసరి కానీ ఈ అవసరానికి భిన్నంగా కొంతమంది అధికారులు చట్టాన్ని తప్పుగా అర్థంచేసుకుని కేంద్రప్రభుత్వాన్ని తప్పుద్రోవపట్టిస్తున్నారని వకుళాభరణం వాపోయారు. డెప్లో లాజ్ కేసు 1951 ప్రకారం చట్టంలోలేని విషయాన్ని కార్యనిర్వాహక నిబంధనల ద్వారా అమలుచేయడం చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ ఎస్టీలు రాజ్యాంగ షెడ్యూళ్లలో ఉన్నందున వారి గణన చట్టబద్ధం. కానీ బిసిలకు అలాంటి చట్టబద్ధ గుర్తింపు లేకపోవడం వల్ల చట్టసవరణ తప్పనిసరని కృష్ణమోహన్‌రావు స్పష్టం చేశారు. పుట్టస్వామి తీర్పు 2017 ప్రకారం వ్యక్తిగత గోప్యత హక్కు ఉల్లంఘనకు ఇది దారితీయొచ్చని అన్నారు. చట్టం లేకుండా కులగణన చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో జనగనణ చట్టం 1948లో కులం అనే పదాన్ని చేర్చాలని, సెక్షన్ 8ను సవరించి అధికారులకు స్పష్టతనివ్వాలని, సెక్షన్ 8ఎ ద్వారా గోపత్యత పరిరక్షణ, వినియోగ పరిమితులు చేర్చాలన్న సూచనలు చేశారు. చివరిగా సామాజిక గణాంకాలు అన్యాయాన్ని చూపించే అద్దంలా ఉండాలన్న అంబేద్కర్ వ్యాఖ్యను డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఉటంకించారు.

## ట్రంపు ప్రకటన భారత్‌కు తలవంపులు

**-సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.బోస్**

**చిక్కపల్లి, మే 12 ప్రభాతవార్త:** పాకిస్తాన్‌తో భారత్ చేస్తున్న ఉగ్రవాద నిర్మూలన యుద్ధం ట్రంప్ మధ్యవర్తిత్వంలో ముగిసినట్టుగా ట్రంప్ ప్రకటించుకోవటం భారతదేశానికి తలవంపుగా ఉన్నదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.బోస్ అన్నారు. ట్రంప్ భారత దేశంతో మరీ ప్రత్యేకంగా మోడీతో స్నేహంగా ఉన్నట్లు నటిస్తూనే పాకిస్తాన్‌కు పూర్తి సహకారం అందిస్తున్నట్టుగా ఈ యుద్ధం ద్వారానైనా మోడీ అర్థం చేసుకుంటే మంచిదన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ట్రంప్ ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొని పాకిస్తాన్ ఆర్థిక ఇబ్బందులను తొలగించటానికి అమెరికా ప్రభావం క్రింద నడుస్తున్న ఐఎంఎఫ్ (ఇంటర్నేషనల్ మానిటర్ ఫండ్) సంస్థ నుండి లక్ష కోట్ల డాలర్ల అప్పు పాకిస్తాన్‌కు ఇప్పించటంలో ట్రంప్ కపటనాటకం భారత ప్రజలకు పూర్తిగా అర్థమయిందన్నారు. గతంలో అమెరికా ప్రోద్బలంతో మొదలైన రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ట్రంప్ ముగిస్తానని ప్రకటించి దాని కొరకు ఉక్రెయిన్‌పై అక్రమంగా ఒత్తిడి తీసుకొచ్చి ఉక్రెయిన్‌లో ఉన్న ఖనిజ సంపదను అమెరికాకు దారాదత్తం చేయాలని డిమాండ్ చేయటం దుర్మార్గమన్నారు. తప్పని పరిస్థితుల్లో ఉక్రెయిన్ ప్రభుత్వం ఖనిజ సంపద అమెరికాకు దారాదత్తం చేసే ఒప్పందంపై సంతకాలు చేయాల్సి వచ్చింది. అలాగే పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్‌ను ఉసిగొల్పి యుద్ధాన్ని ప్రోత్సహించింది అమెరికా. అలాంటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయిల్, పాలస్తీనా దేశాల మధ్య యుద్ధాన్ని ఆపుతానని దాని కొరకు గాజా ప్రాంతాన్ని ట్రంప్‌కు దారాదత్తం చేయాలని షరతు విధించటం ట్రంప్‌లో దాగిఉన్న రాక్షసుడు బయటపడుతున్నాడు. ఉక్రెయిన్‌లోను మరియు ఇజ్రాయిల్‌లోను యుద్ధానికి పూర్తి కారకులు అమెరికా ప్రభుత్వమని జగమెరిగిన సత్యం. ప్రపంచంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషించేది అమెరికా అనేది అందరికి తెలిసిన విషయమని ఆయన అన్నారు.

# ప్రజావసరాలు పట్టని కాలనీ సంక్షేమ సంఘాలు

- పార్కులను ప్లాట్లుగా మార్చేసి అమ్మకాలు
- హైడ్రా ప్రజావాణికి 61 ఫిర్యాదులు



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీరిస్తున్న కమిషనర్ ఎ.వి రంగనాథ్

**హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త:** పార్కులు, రహదారులు, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను కాపాడాల్సిన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులే వాటిని చెరబడుతున్నారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను వ్యాపారులకు దారాదత్తం చేయడం లేదా ప్లాట్లుగా పత్రాలు సృష్టించి అమ్మేయడం చేస్తున్నారు. బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులుగా చెలామణి అవుతూ ఇందుకు తెగబడుతున్నారని పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించినవిగా లేఔట్‌లలో స్పష్టంగా పేర్కొన్నా.. వాటిని ఏదో ఒకరూపంలో అమ్మేస్తున్నారంటూ పలువురు వాపోతున్నారు. కాలనీ నివాసితులకు వాటిపై హక్కు లేకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లేఅవుట్‌లో 1800 గజాల పార్కు స్థలం కబ్జా అయిందంటూ ప్రజావాణిలో ఫిర్యాదు అందింది. ఇదే కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబరు 153, 154, 155లోనూ 5 ఎకరాల వరకూ ఉన్న పార్కుస్థలాలు, రహదారులు కనిపించడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే 2.3 ఎకరాల వీఎన్ ఆర్ పార్కు స్థలాన్ని కూడా ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలే కాదు.. ఆఖరకు కాలనీ లేఔట్లలోని స్థలాలను కూడా వదలడం లేదంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్ రంగనాథ్ గూగుల్ మ్యాప్స్‌ద్వారా అక్కడి పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఏకంగా లే ఔట్‌నే మాయం చేశారంటూ కూకట్‌పల్లిలోని హైదర్‌నగర్‌లోని డైమండ్ హిల్స్ కాలనీ ప్లాట్ల యజమానులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 9 ఎకరాల విస్తీర్ణంలో 70 రెసిడెన్షియల్ ప్లాట్లతో ఉన్న లే ఔట్‌ను మొత్తం చెరిపేసి.. తన ఆధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. 2024లో హైకోర్టులో తమకు అనుకూలంగా తీర్పునిచ్చినా... వారిని ఖాళీ చేయించలేకపోతున్నామని వాపోయారు. లేఔట్‌లోని రహదారులు, పార్కులు లేకుండా పోయాయని ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజల్ గ్రామంలో జాతీయ రహదారితో పాటు.. ఓఆర్ఆర్‌ను కలుపుతూ కండ్లకోయ, దేవరయాంజల్ మధ్య ఉన్న40 అడుగుల రహదారికి అడ్డంగా ప్రహరీ నిర్మించి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారంటూ అక్కడి స్థానికులు ఫిర్యాదు చేశారు. హయత్‌నగర్ అనుమగల్‌లోని తిరుమల హౌసింగ్ కాలనీలోని 2955 గజాల జీహెచ్ఎంసీ పార్కును కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారు. ఈ పార్కు అభివృద్ధికి రూ. 1.20 కోట్లతో అభివృద్ధి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకున్నారు. హైకోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. హైకోర్టు కబ్జాదారులకు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చినా వదలడం లేదని పలువురు నివాసితులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని తుర్కచెరువులోని ఎఫ్‌టీఎల్ ల్యాండ్‌తోపాటు.. అక్కడ ఉన్న ప్రభుత్వస్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే ఆపాలని హైడ్రాకు పిర్యాదు అందింది.

**ప్రజావాణిలో అధికారికి ప్రజల సత్కారం**

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సమస్య పరిష్కరించిన హైడ్రా అధికారిని.. అదే ప్రజావాణిలో ప్రజలు సత్కరించారు. మిఠాయి తినిపించి.. కమిషనర్ ఏవీ రంగనాథ్ చేతుల మీదుగా ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్‌ను సన్మానించారు. రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ దగ్గర మధుబన్ కాలనీకి అనుకుని ఉన్న ఇందిరా గాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో మొత్తం 800 ప్లాట్లున్నాయి. కాటేదాన్ నుంచి శ్రీరాం కాలనీకి వెళ్లే ప్రధాన 60 అడుగుల రహదారిని కలిపే 20 అడుగుల రహదారికి అడ్డంగా నిర్మించిన గోడలను ఈ నెల 6వ తేదీన హైడ్రా తొలగించింది. దీంతో ఇందిరాగాంధీ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీతో పాటు శ్రీరాంనగర్ కాలనీ వాళ్లకు దగ్గర దారి దొరికిందని అక్కడి నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు. లేదంటే 4 కిలో మీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చేదని.. చెబుతూ ఫిర్యాదు అందిన వెంటనే సమస్య పరిష్కరించిన హైడ్రా అధికారులను నివాసితులు అభినందించారు.

# ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ

**జగద్గిరిగుట్ట, మే 12, ప్రభాతవార్త :** అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పోరాడేది కమ్యూ నిస్టు పార్టీ అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్, లెనిన్‌నగర్ శాఖల మహాసభలు శాఖ కార్య దర్శి హరినాథ్‌రావు, సాయిలు అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మూడు సంవత్స రాలకు ఒకసారి మహాసభలను నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా జరుగు తుందన్నారు. మహాసభలకు మూడు సంవత్సరాల నుండి నాయకత్వం చేసిన కార్యక్రమాలు సమీక్షించుకొని రాబోయే మూడు సంవత్సరాల కాలంలో పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యక్రమాలను నిర్ణయించుకొని నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవ డం జరుగుతుందని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేనప్పటికీ ఇల్లు లేని పేదలకు లక్షల ఎకరాల పంచిన చరిత్ర ఉందని ఇంతటి చరిత్ర ఈ రాష్ట్రంలో దేశంలో ఏ పార్టీకి లేదని తెలిపారు. సమావేశంలో మహిళా సమితి జిల్లా అధ్యక్షురాలు హైమావతి, పార్టీ నియోజకవర్గ కోశాధికారి సదా నంద, దక్షిణామూర్తి, శ్రీనివాస్, లక్ష్మి, కమలమ్మ, వీరస్వామి, రామ్‌రెడ్డి, జంబు, మోహన్, సంపత్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. బీరప్ప నగర్ శాఖ కార్యదర్శిగా శ్రీనివాస్‌చారి, సహాయ కార్యదర్శులుగా దక్షిణామూర్తి, శీను లెనిన్‌నగర్ శాఖ కార్యదర్శిగా ఎండి యూసుఫ్, సహాయ కార్యదర్శి గా సంపత్‌లను ఎన్నుకోవడం జరిగింది.

# నగరంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

- వడుగాలులు తీవ్రతరం
- విలవిలలాడుతున్న జనం
- ఆసుపత్రులలో పెరుగుతున్న డయేరియా, డిహైడ్రేషన్ కేసులు



**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** నగరంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడంతో వడగాలులు తీవ్రమయ్యాయి. వేసవి తీవ్రతను తట్టుకోలేక విలవిలలాడుతున్నారు. దీంతో పలు ఆసుపత్రులలో డయేరియా, డీహైడ్రేషన్ కేసులు పెరుగుతున్నాయి. వేసవిలో వడగాలులు తీవ్రంగా వీస్తుండడంతో పిల్లలు జ్వరం బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కండ్లు మండడం, తలనొప్పి, తల తిరగడం, మూత్రంలో మంట వంటి లక్షణాలు కనిపిస్తాయి. వాంతులు, విరేచనాలు వచ్చినప్పుడు పిల్లలను చల్లని ప్రదేశాల్లో ఉంచేలని వైద్యులు సలహా ఇస్తున్నారు. కొబ్బరి నీరు లేదా ఒఆర్ఎస్ వంటివి ఇవ్వాలని చెబుతున్నారు. వేసవి కాలంలో నీళ్ల ఎక్కువగా తాగుతూ నీడపట్టున ఉంటే మంచిదని ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాజారామ్ సూచిస్తున్నారు.

**మండే ఎండల్లో... ముందే జాగ్రత్త పడదాం**

ఈ సంవత్సరం వేసవి ప్రారంభంలోనే భానుడి భగ భగతో ఎండలు మండిపోతున్నాయి. ఎంత ఎండలు ఉన్నప్పటికీ నగర వీధులు వాహనదారులతో కిట కిటలాడుతూనే ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మే రెండవ వారంలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకోవటంతో ప్రజలు ప్రధానంగా ఉద్యోగ, వ్యాపార నిమిత్త బయట తిరగక తప్పని నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఎండల ధాటికి తట్టుకోలేక ఇద్దరు నగర వాసులు మృత్యువాత పడ్డారంటే ఎండలు ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి పరిస్థితులలో ఎండల నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎండ వేడికి శరీరంలో నీటి శాతం తగ్గటం వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. ఈ వడదెబ్బ వల్ల వాంతులు, విరోచనాలు, కళ్లు తిరగటం వంటి సమస్యలతో పాటు ఒక్కోసారి ప్రాణాపాయం కూడా కలిగే ప్రమాదం ఉంది. అందుకే ఈ వడదెబ్బ తగలకుండా ఉండాలంటే శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజుకు ఐదారు లీటర్ల నీటిని తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు ఎండ తీవ్రంగా ఉండే సమయం ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు తప్పని సరి అయితే తప్ప బయటకు వెళ్లకూడదు. వేసవిలో బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తలకు క్యాప్ పెట్టుకోవటమే కాకుండా గొడుగు వెంట ఉంచుకోవటం ఉత్తమం. వదులైన లేత రంగుల కాటన్ దుస్తులు శరీరం మొత్తం కవర్ చేసే విధంగా ధరించటం వల్ల ఎండ తీవ్రత శరీరంపై తక్కువగా పడుతుంది. వేసవిలో వేడికి తాళలేక బయట నుండి వచ్చిన వెంటనే ఫ్రిజ్‌లో నీటిని తాగటం, కూల్‌డ్రింక్స్ తాగటం అత్యంత ప్రమాదకరం. ఎండలో బయటకు వెళ్లి వచ్చిన కాసేపు ఫ్యాన్ గాలికి శరీరం చల్లబడేవిధంగా చూసుకుని, ఆతర్వాత కుండలో నీటిని తీసుకోవటం మంచిది. ఎండలో నుండి రాగానే ఏసీ వేసుకుని, ఏసీలో ఉండటం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు వైద్యులు.

–సాధ్యమైనంత వరకు కొబ్బరి బోండాలు, నిమ్మకాయ నీరు, మజ్జిగ, పండ్ల రసాలు వంటి పానీయాలు తీసుకోవటం మంచిది. ఐస్‌క్రీంలకు, కూల్ డ్రింక్స్‌కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

–శరీరంలో నీటి శాతాన్ని పెంచే కీరదోస ముక్కలు, పుచ్చకాయ ముక్కలు తీసుకోవటం మంచిది.

–ఉదయాన్నే నూనెలు వేసి చేసే అల్పాహారం కన్నా ఇడ్లీ, రాగిజావ, ఓట్స్, మజ్జిగన్నం వంటి ఆహార పదార్థాలు తీసుకోవటం వల్ల ఎండలో తిరిగినా అలసట లేకుండా ఉంటుంది.

–నీరసంగా అనిపిస్తే జీలకర్ర దోరగా వేయించి, పొడిచేసి, అరస్పూన్ పొడిని ఒక గ్లాస్ నిమ్మరసంలో కలిపి ఉప్పు, పంచదార వేసుకుని తాగితే శరీరానికి కావల్సిన శక్తి సమకూరుతుంది.

–ఉడికించిన పచ్చి మామిడికాయ రసంలో ఉప్పు, జీలకర్ర కలిపి తాగుతూ ఉంటే వడదెబ్బ తగలకుండా ఉంటుంది.

**వడదెబ్బ తగిలితే తీసుకోవల్సిన జాగ్రత్తలు..**

–ఎవరైనా వడదెబ్బ బారిన పడితే మంచినీటిలో నిమ్మరసం, చిటికెడు ఉప్పు కలిపి తాగించాలి. వడదెబ్బ తగిలిన వారి ముఖం మీద, ఒంటి మీద నీటిని చల్లుతూ ఉండాలి.

–నీరుల్లిపాయ రసం రెండు కణతలకు, ఛాతీమీద రాస్తే వడదెబ్బ నుండి ఉపశమనం కలుగుతుంది.

–లేత తాటిముంజలను పంచదారతో కలిపి తినిపించటం వల్ల వడదెబ్బ నుండి బయట పడవచ్చు.

–వేడి వేడి పలుచని గంజిలో ఉప్పు వేసి తాగించాలి.

–ఈ వేసవిలో ఎండలను నిర్లక్ష్యం చేస్తే వాటి ప్రభావం రక్తకణాలు కుంచించుకుపోయి, కిడ్నీలు, లివర్ దెబ్బ తినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి వైద్య నిపుణులు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తూ వడదెబ్బ తగలకుండా, ఎండల నుండి మనల్ని మనం రక్షించుకుందాం.



తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న ఐఎన్‌టియుసి నాయకులు

### దడువాయిలను స్కిల్డ్ వర్కర్స్‌గా గుర్తించి

## కనీస వేతనాలు చెల్లించండి

### మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు ఐఎన్‌టియుసి వినతి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న దడువాయిలను స్కిల్డ్ వర్కర్స్‌గా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ దడువాయి హమాలి యూనియన్(ఐఎన్‌టియుసి) ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దడువాయి హమాలి యూనియన్ గౌరవ సలహాదారు ఎరగాని నాగన్నగౌడ్ నేతృత్వంలో, యూనియన్ అధ్యక్షులు సరసాని సురేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎన్ రవికుమార్ కోశాధికారి బి వీరన్న తదితరులు సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ మార్కెట్లలో రైతు తెచ్చిన ఉత్పత్తులకు తూకాలు వేసి, ప్రభుత్వానికి రోజువారీ లెక్కలు తెలుపుతున్న దడువాయి హమాలి కార్మికులకు సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం కనీస వేతనాలు మార్కెట్ కమిటీ ద్వారా చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఎక్స్ గ్రేసియా 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు అందజేయాలని అలాగే ప్రస్తుతం పని చేస్తున్న దడువాయిలకు పూర్తి స్థాయి పని కల్పించాలని వారు మంత్రిని కోరగా అయన సానుకూలంగా స్పందించి ఆర్థికపరమైన భారం లేని అంశాలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఖైరతాబాద్ ఆర్టీవో ఆఫీసులో హీరో నాగార్జున సందడి

### డ్రైవింగ్ లైసెన్స్ కోసం..భారీగా అభిమానుల రాక



ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకుంటున్న సినీ నటుడు నాగార్జున

**హైదరాబాద్, మే 12 ప్రభాతవార్త :** టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగియడంతో రెన్యువల్ చేసుకునేందుకు సోమవారం ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. అధికారులు సూచించిన సంబంధిత పత్రాలను సమర్పించడంతోపాటు తన ఫొటోను, బయోమెట్రిక్‌ను ఇచ్చాడు. రెన్యువల్ కోసం కావాల్సిన సంబంధిత ప్రాసెస్‌ను పూర్తిచేశాడు. నాగార్జున రాకతో ఆఫీసులో సందడి నెలకొంది. అతడిని చూసేందుకు అభిమానులు తరలివచ్చారు. బందోబస్తు నడుమ అతడిని ఇంటికి పంపించారు పోలీసులు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాగార్జున ప్రస్తుతం కుబేర సినిమాలో బిజీగా ఉన్నారు. జూన్‌లో ఈ సినిమా రాబోతోంది.

## జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన రామ్మోహన్‌కు ఘన సన్మానం

### నాలుగు పసిడి పతకాలు సాధించిన రామ్మోహన్‌రావ్

**నార్సింగి, మే 12 ప్రభాతవార్త :** కేరళలో పాన్ ఇండియా మాస్టర్స్ ఆధ్వర్యంలో జరిగిన నాలుగో జాతీయ వేయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్–2025లో మణికొండకు చెందిన రామ్మోహన్‌రావ్ ఏకంగా నాలుగు బంగారు పతకాలు సాధించి నిర్వాహకుల చేత శభాష్ అనిపించుకున్నారు. సోమవారం మణికొండ బాల్ బాట్మెంటిన్ అసోసియేషన్ ప్రతినిధులంతా కలిసి రామ్మోహన్‌రావ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన సలహాదారు అందె లక్ష్మణ్‌రావ్ మాట్లాడుతూ రామ్మోహన్‌రావ్ నిత్యం ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉన్నారని, ఆరు పదుల వయసులో సైతం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాణించడమే కాకుండా, పసిడి పతకాలు సాధిస్తుండడం అభినందించదగ్గ విషయమన్నారు. యువకులు ఆయనను చూసి స్ఫూర్తి పొందాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్న విషయంను ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఆరోగ్య సంపాదన కోసం ప్రతిరోజూ గంట సమయంను కేటాయించాలని సూచించారు. అనంతరం మణికొండ, పరిగి ఆటగాళ్లు బాల్ బాట్మెంటిన్ ఆట ఆడారు. ఇందులో 2.సెట్లు మణికొండ, ఒక సెట్ పరిగి జట్లు సాధించడంతో మణికొండ జట్టు విజేతగా నిలిచింది. మణికొండ జట్టులో శ్రీనివాస్‌రావ్, రమేష్, రామిరెడ్డి, మాధవరెడ్డి, శ్రీకృష్ణా, సీతారామరాజు, దేవేందర్‌రెడ్డిలు పాల్గొనగా పరిగి జట్టులో శ్రీశైలం, హరిలాల్, కిష్టయ్య, శంకర్, జె.శ్రీశైలం పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదులను స్వీకరణ

**తార్నాక, మే 12 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి ఫిర్యాదులను స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం కోసం అధికారులు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

# జాతీయ జూనియర్ సెయిలింగ్‌లో తెలంగాణకు 4 స్వర్ణాలు

### మొత్తం ఆరు పతకాలతో సత్తా చాటిన రాష్ట్ర సెయిలర్లు



పోటీల్లో గెలుపొందిన లాహిరి కొమరవెల్లి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** జాతీయ జూనియర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్ నాలుగు బంగారు పతకాలతోసహా ఆరు పతకాలతో సత్తాచాటారు. ముంబైలోని మార్వేలో జరిగిన ఈ టోర్నీలో హైదరాబాద్ రసూల్‌పురాలోని ఉద్భవ్ స్కూల్‌కు చెందిన లాహిరి కొమరవెల్లి అండర్ 16 సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం గెలిచింది. మొత్తం 9 రేసుల రెగెట్టాలో 4 రేసుల్లో మొదటి స్థానం, రెండు రేసుల్లో రెండో స్థానంతో 13 పాయింట్లతో 2025 జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. అదే స్కూల్‌కు చెందిన తనూజ కామేశ్వర్– శ్రవణ్ కత్రావత్‌లు జూనియర్ డబుల్ హ్యాండర్ విభాగంలో చివరి రోజు రెండు రేసులను గెలిచి నేషనల్ చాంపియన్స్ అయ్యారు. అండర్15 బాలుర విభాగంలో బన్నీ బొంగూర్ బంగారు పతకం నెగ్గగా, రిజ్వాన్ మహమ్మద్ రజతం, రవికుమార్ కాంస్యం గెలిచారు. ఒక ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన ముగ్గురు సెయిలర్లు పోడియంపైకి రావడం ఇదే తొలిసారి. ఉద్భవ్ స్కూల్‌కు చెందిన చంద్రలేఖ తట్టారి తొలిసారి కాంస్య పతకం సాధించాడు. మొత్తంగా అండర్16 సబ్ జూనియర్స్ పోడియంపైకి వచ్చిన ఆరుగురు సెయిలర్లలో ఐదుగురు తెలంగాణ క్రీడాకారులే కావడం విశేషం. ..దీనిపై హైదరాబాద్ యాచ్ క్లబ్ అధ్యక్షుడు, కోచ్ సుహీమ్ షేక్ సంతోషం వ్యక్తం చేశాడు... గత ఏడాది నుంచి మేము చేసిన ఫిట్‌నెస్, న్యూట్రిషన్, సైద్ధాంతిక శిక్షణ ఫలితాలను ఇచ్చింది.

నేషనల్స్ లో టాప్–14లో ఎనిమిది మంది మా రాష్ట్ర వాళ్లే ఉండటం మా శిక్షణ సరైన దారిలో ఉందని చూపిస్తోంది అని తెలిపాడు. జూన్ లో జరిగే లాంగ్‌కవి ఇంటర్నేషనల్ టోర్నీ కోసం ఎంపికైన సెయిలర్స్ జాబితా త్వరలో విడుదల కానుంది. తెలంగాణ నుంచి కనీసం ఏడుగురు ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ సెయిలర్స్ షిల్లాంగ్‌లో జరిగే జాతీయ ర్యాంకింగ్ రెగాట్టాలో పాల్గొని, ఆ తర్వాత హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో జరిగే మాన్‌సూన్ రెగాట్టా ట్రోఫీలోనూ బరిలో నిలవనున్నారు.

# సికింద్రాబాద్‌లో జిహెచ్‌ఎంసి కమిషనర్ పర్యటన

### జోనల్ కమిషనర్‌తో కలిసి వివిధ అభివృద్ధి పనులను పరిశీలన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి కర్ణన్, జోనల్ కమిషనర్ రవికిరణ్ తదితరులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జోన్‌లో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధిపనులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ పరిశీలించారు. సోమవారం జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి తార్నాక, చిలకలగూడ, పాటిగడ్డ, రసూల్‌పుర, ప్రకాశ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలిం చారు. తార్నాక జంక్షన్ ఐల్యాండ్ నిర్మాణ పనుల తోపాటు గ్రీనరీ ఇంప్రూమెంట్ పనులను, చిలకలగూడ హెచ్‌సిటీ ఆర్‌యుబి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. అలాగే సిఅండ్‌డి వేస్ట్ తరలించని వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. ఏవోసి హెచ్‌సిటి ప్రతిపాదిత రోడ్డు ను తనిఖీచేశారు. రసూల్‌పురా హెచ్‌సిటీ ఫ్లైఓవర్ ప్రతిపాదిత స్థలాన్ని, అలైన్‌మెంట్ పనులను, పాటిగడ్డ ఆర్‌వోబి (రైల్వే ఓవర్‌బ్రిడ్జి) – హెచ్‌సిటీ ఫ్లైఓవర్ రోడ్డువిస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు. ప్రకాశ్‌నగర్ ఐవోసి బంక్, హెచ్‌సిఎస్ సమీపంలోని వాటర్ లాగింగ్‌పాయింట్లను పరిశీలించి, తక్షణమే పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

ఆస్తిపన్నుకు సంబంధించి ఫీల్డ్ డేటా, జిఐఎస్ డేటా, స్కెచ్ ఆధారంగా పూర్తి స్థాయి నివేదికను ఒక వారంలోగా అందించాలని జోనల్, డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. కమీషనర్ వెంట జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతతో త్వరగా పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారు లకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కమిషనర్ వినతులు స్వీకరించారు. ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు బాధ్యతగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని తెలిపారు.

### 32వ అంతస్తు నుంచి దూకి

## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య




ఆత్మహత్యకు పాల్పడిన అమన్‌జైన్ ఆధార్‌కార్డు

**నార్సింగి, మే 12 ప్రభాతవార్త :** మానసిక వేదనకు గురవుతున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ 32వ అంతస్థుల పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఢిల్లీకి చెందిన అమన్‌జైన్(32) భార్యతో కలిసి రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో ఉన్న మైహోం అవతార్ అపార్టుమెంట్‌లో నివసిస్తున్నాడు. అతడి భార్య సైతం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుంది. కొంతకాలంగా అమన్‌జైన్ మనోవేదనకు గురవుతున్నాడు. ఆదివారం మైహోం అవతార్‌లోని 32వ అంతస్థు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నామని నార్సింగి పోలీసులు తెలిపారు.

## మద్యం తాగి భార్యాభర్తలపై దాడి

### కేసు నమోదు

**బేగంపేట మే 12, ప్రభాతవార్త :** బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడమే కాకుండా భార్యాభర్తలతో పాటు మరొకరిపై దాడికి పాల్పడిన ఓ యువకుడిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ సంఘ టన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్ గా పనిచేసే విమల, భర్త లకావత్ సూర్యలు రసూల్‌పురాలోని చంద్ర బాబునగర్‌లో నివాసం ఉంటున్నారు. విమల ఆశవర్కర్‌గా పనిచేస్తుండ గా భర్త సూర్య కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన సూర్య బైకును ఇంటి పక్కనే పార్కు చేసేందుకు వెళ్లాడు. ఆ సమయంలో అక్కడ కిట్టు అనే యువ కుడు బహిరంగంగా మద్యం తాగుతూ సూర్యతో ఘర్షణ పడ్డాడు. సూర్యను తీవ్రంగా కొట్టి గాయపర్చడమే కాకుండా అడ్డువచ్చిన అతని బంధువుపైనా దాడి చేసి తీవ్రంగా కొట్టాడు. గొడవ గురించి తెల్సుకున్న విమల ఇంటినుంచి బయటకువచ్చిన సమయంలో నిందితుడు ఆమెపైనా చేయిచేసుకుని కింద పడేసి కడుపులో తీవ్రంగా కొట్టాడు. దీంతో బాధి తులు బేగంపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. వారి ఫిర్యాదు మేరకు కిట్టూపై కేసు నమోదు చేసిన బేగంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు ముక్కలాడుతున్న 16 మంది అరెస్ట్

**బేగంపేట మే 12,ప్రభాతవార్త :** బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో మూడు ముక్కలాట ఆడుతున్న 16మందిని బేగంపేట పోలీసులు పక్కా సమాచారంతో అరెస్ట్ చేసారు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట ఓల్డ్ ఆనంద్ థియేటర్ లైన్ లోని పైగా కాలనీ, విమల్ నగర్‌లోని ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా మూడు ముక్కల జూదం ఆడుతున్నట్లు బేగంపేట ఎస్సై శ్రీధర్ కు పక్కా సమాచారం అందింది. వెంటనే శ్రీధర్ తన సిబ్బందితో ఆ ఇంటిపై ఆకస్మికంగా దాడిచేసి మూడు ముక్కలాట ను నిర్వహిస్తున్న షేక్ యూసఫ్(36), నిర్వహకుడితో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 16మందిని అరెస్ట్ చేసారు. వారి వద్ద నుంచి రూ 1,91,975లు నగదు, ప్లేయింగ్ కార్డ్సులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన ఎస్సై ఆర్ జయచందర్ దర్యాప్తు చేస్తున్నారు.

## సైనికులకు మద్ధతుగా ప్రత్యేక పూజలు



**నవాబుపేట ఎప్రిల్ 12,ప్రభాతవార్త :** దేశం కోసం మేము సైతం అంటూ భారత సైనికులకు మనోనిబ్బరాన్ని ఆరోగ్యాన్ని, విజయాన్ని చేకూర్చాలని మండలకేంద్రంలోనిప్రభునగర్‌లోపలువురుస్థానిక మానిక్‌ప్రభు మందిరంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. సరిహద్దులో వీరోచిత పోరాటం చేసిఅమరులైనవీరజవాన్లఆత్మకుశాంతిచేకూరాలనివారు ఈ సందర్భంగా వారు మహిన్మాత్ముడు మానిక్‌ప్రభుల వారిని వేడుకున్నారు. దేశం కోసం తమ పేగుబంధాన్ని ఫనంగా పెట్టిన వీరులగన్న తల్లితండ్రులు కూడా సుభిక్షంగా ఉండాలని వారు ప్రార్ధించారు. అమరులకు కన్నీటితో నివాళ్ళు అర్పించారు. ప్రస్తుతం దేశంకోసం వీరోచిత పోరాటం చేస్తున్న సైనికులకు దేవుడుమనోధైర్యాన్నిశక్తిని,ఆరోగ్యాన్నిసమకూర్చాలని దైవాన్ని వేడుకున్నారు. . ప్రతి సౌరుడు సైనికుడై కధం తొక్కాలని వారు పిలుపు నిచ్చారు. అమర వీరుల కుటుంభాలకు ప్రతి పౌరుడుఅండగా నిలవాలని వీరులను సదాస్మరించుకుని వారికి నివాళ్ళు అర్పించాలని కోరారు.

## నల్లవెల్లి లో రాజకీయ సమీకరణలు



**యాచారం,మే12, ప్రభాత వార్త:**యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామం లో ఊహించని రాజకీయ సమీకరణలు చోటు చేసుకున్నాయి. నల్లవెల్లి గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ ఎస్,బీజేపీ, సిపిఎం పార్టీలు పోటా పోటీగా పనిచేశావి, మారుతున్న కాలానికి అనుగుణంగా అధికార పార్టీ వైపు కొందరు, కేంద్ర ప్రభుత్వం (భారతీ జనతా పార్టీ) వైపు కొందరు చేరికలు జరిగాయి. సమీకరణలు గతంలోఎవ్వరు ఊహించలేదని ఆకస్మిక నిర్ణయం హర్షించదగ్గ విషయమని పలువురు భావిస్తున్నారు. మాజీ సర్పంచ్ జిల్లా శోభారాములు భారతీయ జనతా పార్టీలో చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని దీంతో యాచారం మండలలో మరిన్ని గ్రామాలలో మార్పు ఉంటుందనీ పలువురు భావిసున్నారు. నల్లవెల్లి తాజా మాజీ సర్పంచ్ దేరంగుల రాజు పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తూ గ్రామంలోనే నివాసంఉంటూ క్రియాశీలుగా పనిచేస్తున్నప్పుడు ఇతర పార్టీల నుండి భారతీయజనతాపార్టీలో మరింతబలం చేకూరి మండలం భారతీయ జనతాపార్టీ శ్రేణులుభావిస్తున్నారు.కేంద్రమంత్రికిషన్ రెడ్డి సమక్షంలో నల్లవెల్లి మాజీసర్పంచ్‌జిల్లాశోభరాములుచేరారు.పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌నాయక్,కొండమధుకర్‌రెడ్డి ,కుమ్మరి గూడ పురుషోత్తం,ం ాయకంటివిజయ్‌కుమార్, శిరమోని శేఖర్,వినోద్ కుమార్, శ్రీధర్ రెడ్డి, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

### ఉచిత ధ్యాన శిబిరాన్ని సద్వినియోగించుకోండి

**కేశంపేట,మే12ప్రభాతవార్త:** కేశంపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత ధ్యాన శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని అన్నారు బీజేవైఎం జిల్లా అధికారప్రతినిధి ముల్తంకర్ శివాజీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశంపేటమండల కేంద్రంలోనేడుమంగళవారం నుండి మూడు రోజులపాటు హార్ట్ ఫుల్ నెస్ రామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో దానోత్సవం కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళ,

### వాహనాల అమ్మకంతో 4.91లక్షల ఆదాయం

**ఆమనగల్లు,మే13,ప్రభాతవార్త:** ఎక్సజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో పట్టుబడ్డ వాహనాలకు సోమవారం ఎక్సజ్ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ప్రభుత్వానికి రూ. 4.91,824 రాబడి వచ్చింది. ప్రొహిబిషన్ అండ్ ఎక్సజ్ శాఖ జిల్లా ఆఫీసర్ ఉజ్జలరెడ్డి సమక్షంలో స్థానిక ఎక్సజ్ సిఐ బద్యనాయక్ ఆధ్వర్యంలో వాహనాలకు నిబంధనల ప్రకారం వేలం పాట వేశారు. ఆమనగల్లు ఎక్సజ్‌శాఖ ఆధ్వర్యంలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల మండలాల పరిధిలో పట్టుబడ్డ ఎనిమిది వాహనాలకు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రూ. 2,66,000 కోట్ చేయగా, డిపాజిట్‌దారులు బహిరంగ వేలంలో పాల్గొని 8 వాహనాలను దక్కించుకున్నారు. ఈమేరకు ప్రభుత్వ ఖజానాకు రూ. 4.91లక్షల ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో స్థానిక కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**ఆమనగల్లు,మే13,ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ల) సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సులను ప్రత్యేకంగా సన్మానించి సేవలను వారి కొనియాడారు. వైద్యాధికారుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల సందర్భంగా నర్సుల చేత ప్రత్యేకంగా కేక్ కట్ చేయించారు.ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ మంజులాదేవిలు నర్సులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో యేసుమణి, హెప్సిబా,సునీత, రత్నజ్యోతి, గాయత్రి, అలివేలు, నాగేశ్వరి, వీణ,నీరజ, భారతమ్మ, హెచ్‌ఈఓ తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్, రవికుమార్, వేణు, శ్రీను తదితరులు ఉన్నారు. బుధ, గురు వారాలలో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమాన్నిఉదయం6గంటలనుండి 7:30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ధ్యానశిబిరం కోఆర్డినేటర్ ముల్తుంకర్ శివాజీ ఒకప్రకటనలోతెలిపారు.ఈఅవకాశాన్నిమండలప్రజలు సద్వినియోగించుకోవాలని ఆయన అన్నారు

### మాజీ సర్పంచ్ పెంటమ్మ అంత్యక్రియలు పూర్తి

**పూడూరు, మే 12, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామానికి చెందిన తాజామాజీ సర్పంచ్ పెంటమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా,సోమవారం స్వగ్రామంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి.బిఆర్‌ఎస్ పార్టీ నాయకురాలిగా పేరొందిన పెంటమ్మ జనరల్ ఒకసారి,ఎస్‌సి రిజర్వేషన్‌లో మరోసారి వరుసగా రెండుపర్యాయాలు సర్పంచిగా గెలుపొంది గ్రామానికి సేవలు అందించారు.దీంతో గ్రామ ప్రజలతోపాటు రాజకీయ,ప్రభుత్వాధికారులతో మంచి స్నేహ సంబంధాలు కలిగిన నాయకురాలిగా గుర్తింపు పొందిన పెంటమ్మ గత 10రోజులకింద అనారోగ్యానికి గురై శంషాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.సోమవారం స్వగ్రామం నిజాంపేట్ మేడిపల్లిలో జరిగిన పెంటమ్మ అంత్యక్రియల్లో తాజా మాజీ ఎమ్మెల్యే కొపుల మహేష్‌రెడ్డి,మాజీ ఎంపిపి మల్లేషంలు పాల్గొని శవపేటికపై పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మండలంలతోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్,బిఆర్‌ఎస్ తదితర పార్టీల నాయకులు,ప్రజలు,కళాకారులు పెంటమ్మ చివరి మజిలీలో భారీసంఖ్యలో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

### రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి

ఆమనగల్లు మే 13, ప్రభాత వార్త:ఆమనగల్లు మండల పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.వెంకటేష్ తెలిపిన కథనం ప్రకారం హైదరాబాద్ చెందిన స్నేహితులు సేనపతి మనోజ్, అజయ్‌కుమార్,సాలాడిగణేష్,కొడాలిత్రిమూర్తులుతోపాటు రంగనాయకుల షిఫ్ట్‌కారులో హైదరాబాదు నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రం వెళుతున్నారు. అర్ధరాత్రి కావడంతోట్రాఫిక్ తక్కువగా ఉండడం వీరు కారు అతివేగంతో వెళుతుండగా మార్గమధ్యలో మండల పరిధిలోని సంగీత వైన్స్ వద్దపంది అడ్డు వచ్చింది. దీంతో కారు నడుపుతున్న రంగనాయకులు వేగంగా వెళుతున్న కారును పందిని తప్పించబోయి పక్కనే ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టారు. దీంతో కార్ లో ఉన్న రంగనాయకులు కొడుకు అజయ్ కుమార్ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై వెంకటేష్ తెలిపారు. అలాగే కార్లో ఉన్న మరో ఇద్దరికి గాయాలు అయినట్టు అయిన వివరించారు. కారులో ప్రయాణిస్తున్న సేనాపతి మనోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలి

**వ్యవసాయ కమిషన్ సభ్యుడు ఎమ్మెల్సీ రాములు నాయక్**
**పోచారం గ్రామాల్లో రైతు ముంగిట్లో శాస్త్రసవేత్తలు**


కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్

**ఘట్‌కేసర్ రూరల్, మే 12, ప్రభాత వార్త:** రైతులు తప్పనిసారిగాపంటమార్పిడి పద్దతిని ఆవలంభించాలని తెలంగాణ వ్యవసాయ కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని పోచారం, వెంకటాపూర్ గ్రామాల్లో సోమవారం రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎండీ. బాసీత్ అధ్యక్షతన జరిగింది. పోచారంలో జరిగిన రైతు సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు రాములు నాయక్ పాల్గొని మాట్లాడుతూ రైతులు ఒకే పంటను అదే నెలలో పండించడం ద్వారా భూసారం తగ్గిపోయి పంటదిగుబడి తగ్గుతుందని అన్నారు.
పంట మార్పిడి విధానం ద్వారా మంచి ఫలితాలురైతులుపొందవచ్చని అన్నారు.రసాయన ఎరువులు తగ్గించి సహజఎరువులు,సేంద్రీయ ఎరువులు వాడాలని రైతలనుకోరారు.
వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొపెసర్లు సి. నరేందం రెడ్డి,సురేశ్‌లు మాట్లాడుతూ వరిపంటల్లో సస్యరక్షణ చర్యలుచేపట్టాలని, పంట లఎంపికలో నాణ్య మైన విత్తనాలు వాడాలని సూచించారు.పంటకు ఎమైనా చీడ పురుగులు సోకితేవెంకటనే వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి బాసీత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామఫార్మర్ రిజిస్టర్‌లో రైతులు తప్పనిసరిగా పేర్లనునమోదుచేనుకోవాలనినూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు జెఎస్. సుధారాణి, శేఖర్ గౌడ్,సింగిల్ విండో వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కె. అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ నీరుడి గీతాశ్రీనివాస్ ముదిరాజ్, దేశం బాల్‌రాజ్, మాజీ ఎంపీటీసీ రామరావు, వ్యవసాయఅధికారులుఎడిఎ వెంకట్రామిరెడ్డి, ఏఈవో మంజుల, జగదీశ్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ పాఠశాల రోడ్డును మూసివేసిన వారిపై చర్య తీసుకోవాలి

**విద్యార్థులకు రోడ్డు సదుపాయం పునరుద్ధరించాలని కమిషనర్‌కు వినతి పత్రం**
**వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కమిషనర్ సుమన్ రావు.**

శంషాబాద్. మే 12. ప్రభాతవార్త. శంషాబాద్ పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు వెళ్లే రహదారిని ఆర్యవైశ్య సంఘం నాయకులు మూసివేయడంతో సోమవారం మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ను కలిసి ఫిర్యాదు చేశారు.టిపిసిసిఎస్‌సిసెల్ ఉపాధ్యక్షుడు జిల్లపల్లి నరేందర్. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్. సరస్వతి విద్యాపీఠం ప్రతినిధులు రాములు. రవీందర్ శర్మ. శిశు మందిర్ కమిటీ సమితి సభ్యులు ఆవుల శ్రావణ్ కుమార్. మురళి గుప్తా. తోకల జ్ఞానేశ్వర్ యాదవ్. హనుమంతరావు గుప్తా. వర్కల బాలరాజు శ్యాంసుందర్ తదితరులు మున్సిపల్ కమిషనర్ సుమన్ రావును సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. 1985 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు ఈ స్థలాన్ని తమకు కేటాయించారని వారు తెలిపారు. అందుకు సంబంధించిన దస్తావేజులను కూడా కమిషనర్ కు అందజేశారు. 40 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన పాఠశాలకు ఉన్న రోడ్డును ఆర్యవైశ్య సంఘం నాయకులు కబ్జా చేస్తూ ఫ్రీ కాస్ట్ ప్రహరీ గోడలు నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనితో విద్యార్థులకు ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రోడ్డు సౌకర్యం లేకుంటే పాఠశాల మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరువర్గాల దస్తావేజులను పరిశీలించిన అనంతరం తగిన నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ సుమన్ రావు వారికి హామీ ఇచ్చారు. కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ. వైశ్య సంఘం ప్రతినిధులు తమ వద్ద ఉన్నది డాక్యుమెంట్స్ ను వెంటనే తీసుకురావాలని తమ సిబ్బందికి ఆదేశించారు. కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేసిన వారిలో కళ్లెం నరసింహ గౌడ్. కిరణ్ యాదవ్. వంశీ యాదవ్. చెన్నయ్య. దేవేందర్. జనార్ధన్. బలవంత రెడ్డి. రాఘవేందర్ రెడ్డి. కరుణాకర్ రెడ్డి ఉన్నారు.

### అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**ఆమనగల్లు, మే13, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పదవుల నియామకంలో తనకు అవకాశం ఇవ్వాలని ఆపార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో అన్నారు. ఆమనగల్లు మేజర్ గ్రామ పంచాయతీ వార్డు, సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం, పార్టీతో తనకున్న సుధీర్ఘ అనుబంధాన్ని పరిగణలోకి తీసుకుని ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేయాలని కోరినట్లు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో గుర్రం కేశవులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈమేరకు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న పదవుల నియామకంలో తనను పరిగణలోకి తీసుకుని పదవిని అప్పగిస్తే తప్పకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన కోరారు. కాగా ఏఐసిసి ఆదేశానుసారం టిపిసిసి రాష్ట్ర వ్యాప్తంగా మండల, పట్టణ అధ్యక్ష పదవుల నియామకం చేపడుతున్న నేపథ్యంలో గుర్రం కేశవులు ఎమ్మెల్యేను కలుసుకుని దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో దావ ధనంజయ్య, తాళ్ళ రవిందర్, ఖాదర్‌ఖాద్రి, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రచ్చ శ్రీరాములు, శ్రీనునాయక్ తదితరులు ఉన్నారు.

### ప్రారంభమైన దుద్యాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

**దుద్యాల్, మే 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో దుద్యాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ఎ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, ఎస్సై యాదగిరి లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్నాళ్లు చదువులు, ఉద్యోగాలు ఇతర వ్యక్తిగత వ ఎలలో బిజీగా గడిపిన విద్యార్థులు, ఉద్యోగులకు వేసవి సెలవులు గ్రామంలో జాలీగా గడుపుతుండడం సహజం. కానీ గ్రామంలో క్రీడలు ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంత వాతావరణం ను ఆస్వాదించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి యువకుడు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ 7 వేలు, రెండవ బహుమతిగా రూ 5 వేలు, మరియు షీల్డ్ లు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుకరించ నున్నట్లు నిర్వాహకులు నరేందర్, సంతోష్, అనిల్, శ్రీకాంత్, తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

### వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు

**ఘట్‌కేసర్‌రూరల్,మే 12, ప్రభాతవార్త:** శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మేడ్చల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు కన్నుల పండుగగా ఘనంగా జరిగాయి. వేద పండితుల వేద మంత్రాలతో నిర్వహించిన స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్‌లు పాల్గొనగా ఆలయ కమిటీ చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్ ఘనంగా స్వాగతంపలికారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు భక్తులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బి. కొండల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, ఆలయ కమిటీ ఈవో ఎల్. భాగ్యలక్ష్మీ, చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచులు నీరుడి గీతాశ్రీనివాస్ ముదిరాజ్, ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్, డి. బాల్‌రాజ్, మాజీ ఎంపీటీసీలు రామరావు, బుర్రా వెంకటేశ్ గౌడ్‌లు, ఆలయకమిటీ డైరక్టర్లు మేడబోయిన ఆంజనేయులు ,ఊదారివెంకటేశ్, కె.లావణ్య, బండారిసుధాకర్,సింగిల్ విండోడైరక్టర్ గోపుబాలయ్య ,కాంగ్రెస్‌నాయకులు సింగిరెడ్డిశ్రీకాంత్‌రెడ్డి, పసులాది నర్సింగ్ ముదిరాజ్, భోజిరెడ్డిలతో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### భూసార పరీక్షలు చేయించుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, మే,12,ప్రభాతావార్త:** గ్రామాల్లోని తప్పనిసరిగ తమ పంట పొలాలను భూసార పరీక్షలు చేయించుకోవాలని శాస్త్రవేత్త రేవతి అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం నీటి యాజమాన్య విభాగం సహజ వనరులు, పర్యావరణ విభాగం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు.రైతులకు వ్యవసాయంలో నీటి వినియోగం, ఎరువుల వాడకం,పంట దిగుబడి మొదలైన అంశాలపై క్లుప్తంగ వివరించారు. అనంతరం మరో శాస్త్రవేత్త రాజమని మాట్లాడుతూ పంటలకు ఎరువులు తగిన మోతాదులో వాడాలని అన్నారు. ఒకే సారి ఎక్కువ మొత్తంలో ఎరువులు వాడరాదని, యూరియా,పొటాషియం,తగినమోతాదులో వాడలని పెర్కొన్నారు.పశువుల ఎరువును పొలాల్లో వాడాలని అదేవిధంగా పచ్చిరొట్టె విత్తనాలను వాడి పచ్చిరొట్టె ఎరువులు తయారు చేసుకోలన్నారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని పాటించాలని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజెందర్‌రెడ్డి, ఎఈఓ సోనిశ్రీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకట నరసింహ రెడ్డి ,ధీమ నీలైయ్య,మాజీ సర్పంచ్ శివకుమార్, రవి,రామకృష్ణ రెడ్డి, యాదగిరి గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌నేత మల్లారెడ్డి మృతి

**సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నందిగామ మే 12 ప్రభాత వార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత, పెద్దాయన యారపు మల్లారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నందిగామ మండలం చేగూరు రెడ్డి కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత,మల్లారెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందారన్న సమాచారం తెలిసిన ఎమ్మెల్యే సోమవారం హుటాహుటిన చేగూరు రెడ్డి కాలనీకి చేరుకొని మల్లారెడ్డి భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి సేవలను కొనియాడుతూ సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్, పసుల బుచ్చయ్య, ఎలికట్ట కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటాచారి, సాములయ్య,మంకాల శ్రీశైలం, పబ్బే నరేందర్, మాజీ వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, శ్రీశైలం, రవితేజ,ధరూర్ సతీష్ పటేల్, గుండాల వేణు, ఆవుల శివ తదితరులు ఉన్నారు.

### జవాన్ సందీప్ కుటుంబానికి జేసీఎస్ఎస్ ఆర్థికసాయం



**ఘట్‌కేసర్,మే 12, ప్రభాతవార్త:** మావోయిస్టులు అమర్చిన ఐఈడి పేలి ప్రాణాలు కోల్పోయిన గ్రేహౌండ్స్ ఏఆర్ కానిస్టేబుల్ తిక్క సందీప్ కుటుంబానికి జనచైతన్య సేవా సమితి ద్వారా రూ.50 వేలు ఆర్థికసాయం అందించారు. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ -జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్ సోమవారం అంబేద్కర్‌నగర్‌లోని జవాన్ తిక్క సందీప్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడు సందీప్ తల్లి మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు శోభ, భార్య పావని, తమ్ముడులతో మాట్లాడి జనచైతన్యసేవాసమితి ద్వారా రూ.50,000లు ఆర్థికసాయంగా అందజేశారు. సందీప్ కుటుంబానికి జేసీఎస్ఎస్ అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కంది ప్రేమ్‌కుమార్, నాగభూషణచారీ, శశిధరన్, అబ్దుల్ ఖయ్యూమ్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, దంతూరి గోపాల్‌గౌడ్, ప్రసన్నకుమార్, సుబ్బారావు, అహ్మెద్, తోకరాజు,ఇరిటం జగదీష్, శివశంకర్, ప్రశాంత్, రవి పాల్గొన్నారు.

## మలేషియా కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన స్వర్షిత



**నవాబుపేట మే12,ప్రభాతవార్త :** మలేసియా దేశంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ కరాటే ఒపెన్ చాంపియన్‌షిప్ 2025 పోటిల్లో మండల పరిధిలోని పులుమామిడి గ్రామానికి చెందిన స్వర్షిత పాల్గొని కటాలో గోల్డ్ కుమితిలో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ విషయాన్ని తల్లి తండ్రులు స్వప్నపాండులు సోమవారం తెలిపారు. టీం కోచ్ అనీల్, టీం మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో కరాటే పోటిల్లో ఆయా మండలాలకు చెందిన వారు 14 మంది పాల్గొన్నారు. వారు 19 గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్, ఒకటి బ్రోంజ్‌వెల్ సాధించారని వారిలో స్వర్షిత గోల్డ్, సిల్వర్ పథకాలను సాధించడం సంతోషాన్ని కలిగించిందని వారు వివరించారు.
ఆడపిల్లలను ప్రోత్సహిస్తే వారు ఏ రంగంలోనైనా రాణించగలరని నిరూపించుకుంటున్న ఈ తరుణంలో వారిని ఇష్టమైన రంగంలో వెన్నుతట్టి ప్రోత్సహించాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో సహసోపేతమైనా కరాటేలో ప్రతిభను కనబరిచిన స్వర్షితను గ్రామస్తులు కూడా అభినందించారు. ఈలాంటి విజయాలు మరెన్నో సాధించాలని వారు ఆకాంక్షించారు. తల్లి తండ్రుల ప్రోత్సహాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. కరాటే ఆత్మరక్షణతో పాటు ఏకగ్రత, క్రమశిక్షణ, మనోనిబ్బరం, కలిగించే చక్కటి క్రిడగా ప్రతి ఒక్కరు భావించాలని లింగ భేదం లేకుండా ప్రోత్సహించాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. స్వర్షిత సాధించిన విజయం సాటి ఆడపిల్లకు ఆదర్శనీయమని కొనియాడారు. ముఖ్యంగా ఆడ పిల్లలపై జరుగుతున్న దాడులు, అఘాహిత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోనేందుకు ఈలాంటి విద్యలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యతో పాటు కరాటే తదితర ఆత్మరక్షణ విద్యలను విధిగా నేర్పించాలని పలువురు అన్నారు.

### మురికినీటి సమస్యపరిష్కారానికి అధికారుల స్పందన



**యాచారం,మే12, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామంలో రోడ్డుపై వెళ్తున్న మురికినీటి సమస్య పరిష్కారం కోసం గ్రామస్తులుఅధికారులను సంప్రదించగా గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రత్యామ్నాయఏర్పాటు చేసినట్లు మండల ఇన్చార్జ్ ఎంపిడివో శైలజ తెలిపారు. సోమవారం నానక్ నగర్ గ్రామంలో సమస్యలపై పంచాయతీ కార్యదర్శి విజయ్,గ్రామప్రత్యేకఅధికారిసుభాష్,మండల ఇన్చార్జ్ఎంపిడివో శైలజ,ఎంపీవో శ్రీలత ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి సమస్యల పై దృష్టి సారించారు. గ్రామంలో ప్రధాన సమస్యగా భావించిన మురికి కాలువ సమస్యను తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో 20 లక్షల ప్రత్యేక నిధులతో మురికి నీటి పైపులను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.గ్రామసభద్వారా తక్షణమేస్పందించిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.రాజీవ్‌యువ వికాసంలో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి,

### కార్పోరేషన్ రుణాలు మంజూరు చేయాలి

**చేవెళ్ల ఎమ్మెల్యేకు వినతి**



**మొయినాబాద్, మే 12, ప్రభాతవార్త :** రాజీవ్ యువ వికాసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి కార్పొరేషన్ లోన్‌లలో ఉన్నటువంటి రిజర్వేషన్‌లలో వికలాంగులకు ప్రత్యేకంగా రిజర్వేషన్‌లను కల్పించాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యకు వినతిపత్రాన్ని కాంగ్రెస్ ఎపార్టీ వికలాంగుల విభాగంరాష్ట్రప్రధానకార్యదర్శివి.నరసింహచారి వినతిపత్రం అందించారు, ఈ యొక్క కార్యాక్రమంలో గంధాలయ చైర్మెన్,ఎలుగంటి మధుసుదన్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ టిపిసిసి మెంబర్ షాబాద్ దర్శన్ ఎంపీడీవో సంధ్య, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు ఎం. సురేష్, వికలాంగుల సభ్యులు ఈ జ్ఞానేశ్వర్ గౌడ్, కె.విజయ్ కుమార్ ఎ పాల్గొన్నారు.

### కొత్త న్యాయమూర్తిని కలిసిన ఆమనగల్లు బార్ న్యాయవాదులు

**ఆమనగల్లు,మే13,ప్రభాతవార్త:** ఆమనగల్లు బార్ అసోషియేషన్ న్యాయవాదులు నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు నూతన న్యాయమూర్తి డి. రమాకాంత్‌ను కలుసుకున్నారు. బార్ అసోషియేషన్ అధ్యక్షుడు అండేకర్ యాదిలాల్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు జడ్జీగా డి. రమాకాంత్ సోమవారం పదవిబాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో ఆమనగల్లు బార్ అసోషియేషన్ సభ్యులు కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసంధర్భంగాపలుఅంశాలపైవారు చర్చించారు. కాగా జడ్జీని కలుసుకున్న వారిలోసీనియర్ న్యాయవాది జమీల్, కొప్పు కృష్ణ, దుద్దు ఆంజనేయులు, శ్రీనివాస్, శిరీష్, శ్రీశైలం, మసూద్ ఉన్నారు.

### ఎమ్మెల్యే నిధులతో విఠాయిపల్లిలో హైమాస్టు లైట్

**ఆమనగల్లు, మే13, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నాడని విఠాయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పట్టణాలతో పాటు గ్రామాలఅభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ కసిరెడ్డి కల్వకుర్తి పురోగతిని కాంక్షిస్తున్నారని వెళ్ళడించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి ఏర్పాటు చేసిన హైమాస్టు లైట్‌ను సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతాలు, శ్రీనివాస్‌రెడ్డిలుపార్టీశ్రేణులు,కసిరెడ్డిఅభిమానులతో కలిసి ప్రారంభించారు. హైమాస్టు వెలుగులతో జాతీయ రహదారిపై ప్రమాదాలన అరికట్టవచ్చునివారుఆశాభావంవ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డికి విఠాయిపల్లి వాసులుప్రత్యేకంగా కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.కార్యక్రమంలోశ్రీధర్‌నాయక్, సురేష్, పర్వతాలు, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవిందర్‌నాయక్, సుధాకర్‌రెడ్డి, కృష్ణ, జంగయ్య, లక్ష్మారెడ్డి, దావుద్ తదితరులు ఉన్నారు.

### కుట్టు కేంద్రాలను సందర్శించిన డిపిఎం

**జిల్లెడుచౌదరిగూడ,మే,12,ప్రభాతవార్త:**జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలల్లో గల ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్ కుట్టు మిషన్ కేంద్రాలను డిఆర్‌డిఎ డిపిఎం నర్సింహా సోమవారం సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థుల కొసం ప్రభుత్వంయునిఫామ్‌లనుకుట్టిస్తున్నట్టు ఆయన పెర్కోన్నారు. విద్యార్థుల కొలతల ప్రకారం దుస్తులు కుట్టాలనా ఆయన తెలిపారు. అలాగె తమకు ఇచ్చిననిర్ణిత సమయంలో యూనిఫామ్‌లు అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం నర్సింహా, జయమ్మ, ధనలక్ష్మీ, రమేష్, దేవయ్య పాల్గొన్నారు.

### ఈదురు గాలులకు నేలకొరిగిన ట్రాన్స్‌పార్మర్

**జిల్లెడుచౌదరిగూడ, మే,12,ప్రభాతవార్త:** ఈదురు గాలులతో కూడిన వర్షం జిల్లెడు చౌదరిగూడ మండలంలో సోమవారం కురిసింది. మండలంలోని చౌదరిగూడలో ఈదురు గాలులకు చెట్టు విరిగి పడడంతో పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కింద పడింది. అలాగె తుమ్మలపల్లి గ్రామంలో నాలుగువిద్యుత్ స్థంబాలు నెలకొరిగాయి, విద్యుత్ స్థంబాలు, ట్రాన్ప్‌ఫార్మర్ కిందపడిన సమయంలో చుట్టుపక్కల ప్రజలు లేకపోవడం వల్లన ఎలాంటి ప్రమాదాలు జరగలేదని ఏఈ రవికుమార్ తెలిపారు. ఈదురుగాలుల వల్లన ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

### బొడ్రాయి పండుగకు రూ. 1లక్షవిరాళం

**షాబాద్, మే 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాందార్ ఖాన్ పేట్ గ్రామంలో ఈ నెల 19న నిర్వహించ తలపెట్టిన బొడ్రాయి పండుగకు మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి సోమవారం రూ.1లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డినిన గ్రామస్తులకు మర్యాదపూర్వకంగా కలిసి బొడ్రాయి పండుగకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు దీంతో వెంటనే స్పందించిన ఆయన రూ.1 లక్ష చెక్కును గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొన్న నర్సిం హారెడ్డి, పొన్న వెంకటరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

### నెట్‌బాల్ పోటీలకై మినీస్టేడియంలో క్రీడాకారుల ఎంపిక

**శామీర్‌పేట, మే 12, ప్రభాతవార్త:** ఈ నెల 15నుంచి 18వ తేదీ వరకు జనగామలో జరుగనున్న సబ్ జూనియర్స్ బాలబాలికల రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లాకు సంబంధించి క్రీడాకారులను మినీస్టేడియంలో మంగళవారం ఎంపిక చేయనున్నట్లు కార్యదర్శి ఇ.ప్రకాశ్ తెలిపారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల క్రీడాకారుల ఎంపిక మంగళవారం మినీస్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి ఇ.ప్రకాశ్ తెలిపారు. మరిన్నివివరాలకు సంగీతాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. వివరాలకు ఇ.ప్రకాశ్ సెల్‌నెంబర్ 9573556024, ఎం.సంగీత 9908258708లను సంప్రదించాలని ఆయన సూచించారు.

### భూ భారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 43 ఫిర్యాదులు

**ధారూరు,మే12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతకుంట, హరిదాసు పల్లి, ఎబ్బ నూరు గ్రామాలలో మూడు బృందాలుగా ఏర్పడి నిర్వహించిన భూభారతి రెవె న్యూ సదస్సులో మొత్తం 43 ఫిర్యాదులు వచ్చాయని తహసిల్దారు సాజిదా బేగం సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూమికి సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్నా రెవె న్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మంగళవారం మండల పరిధిలో ని దోర్నాల్, గురుదోట్ల, కుమ్మరిపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్నామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.